17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 04 ఏప్రిల్ 2024 | పేజీలు 11



ఎన్నికల వేళ సోషల్ మీడియా పోస్టులపై
## ప్రత్యేక నిఘా పెట్టండి
: జిల్లా ఎస్పీ
08

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
## ద్విచక్ర వాహనం చోరీ



రోజుకి ఒకటైన వాహనం చోరీ కానిదే రోజు గడవదు

పట్టించుకోని అధికారులు

నిర్లక్ష్య సమాధానంతో ఆవేదన చెందుతున్న వాహనదారులు



04

ఓటమి భయంతో
## అప్పుడే ప్రలోభాలకు తెరలేపారు

రెండు కోట్ల రూపాయలతో చీరలు కొనుగోలు చేశారు

వైసిపి నాయకులు ఏది ఇచ్చినా తీసుకోండి.. ఓటు మాత్రం టిడిపికి వేయండి



ఒకసారి ఓటు వేసినందుకే మీరు ఇన్ని ఇబ్బందులు పడుతున్నారు

ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఓటమి భయంతో రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నాయకులు అప్పుడే ప్రలోభాలకు తెరలేపారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా

మిగతా 3లో




పింఛన్ కోసం
## టెన్షన్ టెన్షన్!!



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

కనీసం తిండి తిప్పలు మాని సచివాలయాల వద్ద పడిగాపులు కాసిన అవ్వ తాతలకు నిరుత్సాహమే మిగిలింది. మరో గంటలో వస్తారని ఎదురు చూసి చూసి తీరా అలసిపోయారు. 11:00 గంటల సమయాల్లో సచివాలయానికి చేరుకున్న సిబ్బంది సాయంత్రం ఐదు గంటలకు పంపిణీ చేస్తామని చావు కబురు చల్లగా చెప్పారు.

నగరంలోని సాయి నగర్ మొదటి క్రాస్ లో ఉన్న 30వ సచివాలయం 11 గంటలైనా తెరుచుకోకపోవడంతో చేసే దిక్కు లేక అక్కడే బిక్కుబిక్కుమంటూ వేచి ఉన్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం అవ్వ తాతలే కదా అనే అలసత్వంతో వారికి పింఛన్ చెల్లించేందుకు ఆలస్యం అవుతుందని చెప్పే దిక్కు లేక తీవ్ర అవస్థలు పడ్డారు. మరో కొన్ని నిమిషాలలో అధికారులు వచ్చి తమకు పెన్షన్ అందిస్తారని

### నగరంలో వృద్ధులు వికలాంగులకు తీవ్ర అవస్థలు

11 గంటలైనా తెరచుకొని సచివాలయాలు

ఉదయం ఏడు నుంచి పడిగాపులు కాసిన పండుటాకులు

చావు కబురు చల్లగా చెప్పిన సచివాలయ సిబ్బంది

అనంతపురం నగరంలో పింఛన్ కోసం టెన్షన్ టెన్షన్ గా పడిగాపులు కాసిన పండుటాకులు. సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం అధికారుల అలసత్వం తోడవడంతో వారికి తీవ్ర అవస్థలు తప్పలేదు. ఉదయం 7 గంటల నుంచి పింఛన్ ను అందిస్తామని అధికారులు తెలియజేయడంతో తెల్లవారగానే అక్కడికి చేరుకున్న వారికి పడిగాపులే మిగిలాయి.

04 పేజీలో




## వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి



చిన్నారులకు దిక్కెవరు అంటూ కన్నీటి పర్యంతమైన బంధువులు

మృతదేహంతో నాలుగు గంటల పాటు నిరసన

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ ను డిశ్చార్జ్ చేసిన వైద్యులు

తన ఇంట్లో మృత్యువాత పడిన డ్రైవర్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులే కారణమంటూ బంధువుల ఆందోళన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని చంద్రబాబు కొట్టాలకు చెందిన హనుమేష్ (26) అనే ఆటో డ్రైవర్ బుధవారం ఉదయం తన ఇంట్లో మృతి చెందాడు. అతని మృతికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులే కారణమంటూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో బుధవారం వారి కుటుంబ సభ్యులు బంధువులు

మిగతా 2లో

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**కదిరి, మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు హాజరై సీఎం జగనన్న కదిరి పర్యటనను విజయవంతం చేసిన అశేష జనవాహినికి పేరు పేరున కృతజ్ఞ తలను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ తెలియజే శారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ.. సీఎం జగ నన్న పర్యటన విజయ వంతం చేసిన కదిరి నియోజకవర్గ ప్రజ లకు, వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు, అభిమా నులకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటా నన్నారు. కదిరి నియో జకవర్గంలో ముచ్చ టగా మూడోసారి వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయ మని తెలిపారు.

ఈ ఉత్సాహం, అభి మానం ఎన్నికల వరకు కొనసాగిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారి టీతో గెలిపించాలని కోరారు. పులివెందుల పక్కనే ఉన్న కదిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న తపన, ఆసక్తి సీఎం జగనన్నకు ఉందన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :**

ధర్మవరం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ ను రాయదుర్గం ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి భాగంలో ధర్మవరం బిజెపికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ ను ధర్మవరం ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో పార్టీలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని ధర్మవరం ప్రజలకు కాపు రామచంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.



అనంతరం బిజెపి ఎమ్మెల్యేగా సత్య కుమార్ విజయం సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.

### పరిశ్రమలు వస్తేనే ఉపాధి లభిస్తుంది

ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు
03

### కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం...

జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత
04

# శాస్త్రోక్తంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు బంధుమిత్రులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న పూజ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా జరిగింది. శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పార్వతీదేవి గణపతి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామ ప్రజలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో పెద్ద ఊరేగింపు నిర్వహించి, దేవాలయానికి చేరుకున్నారు. గురువారం ఉదయం బ్రహ్మ ముహూర్తాన గ్రామశిల విగ్రహ బొడ్రాయి ప్రతిష్టాపన, అలంకారము బలి పూర్ణాహుతి దర్శనం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

# బెలుగుప్ప గ్రామంలో వాలంటీర్లు రాజీనామా



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో గ్రామ సచివాలయం1 గ్రామ సచివాలయం 2 లో పనిచేసే వాలంటీర్లు మూకుమ్మిడిగా రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుబ్బరాజుకు పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్ లకు బుధవారం అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా ఉంటూ సేవలందిస్తున్నామని అలాంటి మాపై టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు కు దిగారన్నారు. అందువలన వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేసి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డి, విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ ఈడీగ పెద్దన్నకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం కాలువపల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎంపిటిసి ఈడిగ పెద్దన్న గుండెపోటుతో బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేవై. విశ్వేశ్వరరెడ్డి కాలువపల్లి గ్రామానికి చేరుకుని పెద్దన్నకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల ఎంపీపీ పెద్దన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిపి వీరన్న, కాలువపల్లి సర్పంచ్ పెద్దన్న మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు తిమ్మన్న గ్రామ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# 8వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### పిఈటి కొట్టడమే కారణం?



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు కేజీబీవీలో ఎనిమిదో తరగతి చదువుతున్న కావ్య శ్రీ అనే విద్యార్థిని బుధవారము మధ్యాహ్నం ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు సమాచారం. పిఈటి ఆ విద్యార్థిని కొట్టడంతో మనస్థాపం చెంది మధ్యాహ్నం భోజన సమయంలో రూమ్ లోకి వెళ్లి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నిం చింది. వెంటనే సిబ్బంది గమనించి ఆ విద్యార్థిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగా ఉంది. స్థానిక ఎంఈఓలు, కేజీబీవీ సిబ్బంది ఆస్పత్రిలోనే ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. దీనిపైన డీఈవో, ఏపీసి జీసీడీవోతో విచారణ చేయిస్తున్నారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని డిఇఓ, ఏపీసి తెలిపారు.

# నేడే యలగలవంక గ్రామంలో 'ఇంటింటా విశ్వ అన్న' కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక గ్రామం మరియు యలగల వంక తండాలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంటింటికి విశ్వ అన్న కార్యక్రమం నిర్వహించబడునని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొంటారని ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, జే సి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి సర్పంచ్ గొల్ల నాగవేణి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని తెలిపారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

మొదటి పేజీ తరువాయి





తీవ్రస్థాయిలో మండిపడుతూ నిరసనను వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రబాబు కొట్టాలకు చెందిన హనుమేష్ అనే వ్యక్తి ఆటో డ్రైవర్‌గా, ఐచర్ డ్రైవర్ గా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం అనంతపురం నుంచి బుక్కరాయ సముద్రం కు ఆటో బాడుకకు వెళ్ళాడు. తిరిగి వస్తున్న సమ యంలో బుక్కరాయసముద్రం సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తాప డడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి స్థానికులు తరలించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం రాత్రి 9 గంటల సమయంలో తీవ్ర గాయాల పాలైన అతనిని ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు అతను పూర్తిగా కోలుకున్నాడని ఎలాంటి ఇబ్బంది లేదంటూ వారి కుటుంబ సభ్యులకు తెలియజేసి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. దీంతో అతను రాత్రి గడిచిన తరువాత ఉదయం తన ఇంట్లో తీవ్రమైన నొప్పితో బాధ భరించలేను అని తనకు ఊపిరి ఆడడం లేదంటూ కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. దీంతో భయాందోళనకు గురైన వారి కుటుంబ సభ్యులు అతనిని హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. దీంతో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయినప్పటికీ వైద్యులు నిర్లక్ష్య ధోరణితో ఆటో డ్రైవర్ మృతికి కారకులయ్యారంటూ తీవ్ర స్థాయిలో వారి కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళనకు దిగారు. అతని మృతికి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తీవ్ర ఆందోళన చేపట్టారు. అతనికి వైద్యం చేసిన వైద్యులు ఎవరో తమకు తెలపాలని ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు ప్రాణాలు తీస్తున్నారా అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. మృతదేహంతో నిరసన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీ ముందర మృతదేహంతో వారి కుటుంబ సభ్యులు బంధువులు తీవ్ర స్థాయిలో నిరసనను వ్యక్తం చేశారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యం అందించకపోవడంతోనే మృత్యువాత పడ్డారని ఇలాంటి నిర్లక్ష్యపు వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు వారి నిరసన కొనసాగింది. తమకు న్యాయం చేసేంతవరకు తాము నిరసన వ్యక్తం చేస్తామంటూ అక్కడే బైఠాయిచారు. మృతుడికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారని వారికి ఎవరు సమాధానం చెబుతారు అటూ కన్నీటి పర్యంతమయ్యారు. మూడు నెలల చిన్నారి మూడేళ్ల బాలుడు ఉన్నారని వారికి దిక్కెవర అంటూ ప్రశ్నించారు. వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తేనే తాము విరమిస్తామని బైఠాయించి కూర్చున్నారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న రెండవ పట్టణ సీఐ క్రాంతి కుమార్, నాలుగవ పట్టణ సీఐ ప్రతాపరెడ్డిలు వారితో మాట్లాడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు కావాలంటే మరల జగన్ ను గెలిపించండి : మండల వైసీపీ నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక బీసీ కాలనీలో ఎర్రి తాత దేవాలయం నుంచి ఇంటింటికి విశ్వ అన్న కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జె సి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న చేసిన సంక్షేమ పథకాలు గురించి తెలిపి మరల సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఎంపీగా శంకర్ నారాయణ ను ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీ కాలనీ ఇంటింటికి పోయే ఓట్లు అడుగుతుంటే ప్రజలు సంతోషం వ్యక్త పరిచి వైఎస్ఆర్సిపి కి ఓట్లు వేస్తామని తెలిపారని అంతేగాక 2019 నుంచి ఇప్పటిదాకా నవరత్నాల పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపిఅని, పార్టీలకు సంబంధం లేకుండా అర్హత ఉంటే చాలు వారికి సంక్షేమ పథకాలు అందాయని బెలుగుప్ప గ్రామంలోని 243 ఇండ్లు నిర్మించిన ఘనత జగన్ కే దక్కుతుందని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను 99% నెరవేర్చాడని కానీ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కానీ ఇప్పుడు ప్రజలకు అనేక హామీలను ఇస్తున్నాడని అవి నెరవేర్చేటివి కాదని, చంద్రబాబు నాయుడు వాలంటీర్ల ద్వారా పింఛన్ ఇవ్వకుండా అడ్డుపడ్డాడని చంద్రబాబుకు గెలిచే శక్తి ఉంటే ఒంటరిగా పోటీ చేయాలని కానీ గెలిచే శక్తి లేకపోవడంతో జనసేన, బిజెపి పార్టీలతో పొత్తులు పెట్టుకుని వస్తున్నాడని కానీ జగన్ చేసిన సంక్షేమ పథకాలే జగన్ ను గెలిపిస్తాయని జగన్ చేపట్టిన బస్సు యాత్రకు విశేష ప్రజాదరణ అందుతుందని ఇ దే ఆదరణతో జగన్ సీఎంగా గెలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రత్నమ్మ, రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వర్ రెడ్డి, రాజగోపాల్, నాయకులు రెట్ల నారాయణప్ప, పాతన్న, పురుషోత్తం రాజు, కర్ణాకర్ వెంకటేశులు, పాలు తిప్పేస్వామి, బండయ్య, పూల ప్రసాద్, భీమన్న, తిమ్మప్ప, తిమ్మారెడ్డి, గాజుల రాము, గురుమూర్తి, నరసింహారెడ్డి, బాబు రెడ్డి, నాగభూషణ, కిష్టప్ప, బసవరాజు, పాండు నాయక్, శిన నాయక్, గోవింద నాయక్, మాల తిప్పే స్వామి, తిమ్మప్ప తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14న యాదవుల ఆత్మీయ సమ్మేళనం

### యాదవులు ఐక్యతతో సత్త చాటుదాం

### యాదవులు వేల సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేద్దాం

### అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, కుబేర్ యాదవ్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బండమీద పల్లి, మహంతపురం కదరంపల్లి జంబుగుంపల బెస్తరపల్లి బసాపురం, నిజవాళ్లి, అల్లాపురం, శీగల పల్లి, వెంకటం పల్లి, కొల్లారట్టి తదితర గ్రామాల్లో ఉన్న యాదవులు ఈ నెల 14న కళ్యాణదుర్గం పట్టణంలో టిడిపి ప్రజా వేదిక నియోజకవర్గ యాదవుల ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి విరివిగా వేల సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలలోని వివిధ గ్రామాలను ఆయన యాదవ కుల పెద్దలతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యాదవ్ కుల సంఘాలతో ముఖాముఖి మాట్లాడారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని యాదవ్ పెద్దలు, మండలాల యాదవులతో కలిసి ఆత్మీయ సదస్సు గూర్చి మాట్లాడి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో యాదవులకు మౌలిక సమస్యలు కల్పించాలని, పురా తన యాదవ దేవాలయల నిర్మాణం ఏర్పాటు చేయాలి, నియోజకవర్గ కేంద్రంలో యాదవ పిల్లలకు పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులు సౌకర్యా లు కల్పించాలని, కళ్యాణ్ దుర్గం పట్టణంలో యాదవ్ కమిటీ నిర్మించాలని, సమావేశంలో యాదవ కుల పెద్దలు తీర్మానించారు. ఈ యాదవుల ఆత్మీయ సమావేశానికి యాదవ సోదరీ సోదరీమణులు అందరూ విచ్చేసి యాదవుల ఐక్యతను సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహంతపురం వీరన్న, ఎక్స్ ఎంపీపీ చిత్తప్ప యాదవ్, మోహన్ యాదవ్, రంగప్ప యాదవ్, రవికుమార్, నాగేంద్ర యాదవ్, మసాలా చంద్ర యాదవ్, బాలకృష్ణ యాదవ్ బొమ్మలింగ వీరేష్ యాదవ్, రవి కుమార్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, పవన్ యాదవ్, శివ శంకర్ యాదవ్, ఓంకార్ యాదవ్, మోహన్ యాదవ్, నాయకులు యాదవ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా వేసవి ఎండలు మండిపోతున్నాయని, వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ అవగాహన కల్పించారు. బుధవారం పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లత్తవరం ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పి వి అనికేత్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ గ్రామస్తులకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు వడదెబ్బ సోకకుండా అనుసరించాల్సిన జాగ్రత్తలు గురించి ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ దిశా నిర్దేశం చేశారు. గ్రామ ప్రజలు వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎక్కువగా ఎండలలో బయట తిరగవద్దని, ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే అత్యవసరమైన పనులు చేసుకోవాలని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఇంటికే పరిమితం కావాలన్నారు. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలితే ప్రాణాపాయం జరగవచ్చని అందుకే ప్రజలందరూ అప్రమత్తత పాటించాలని తెలిపారు. తప్పనిసరిగా బయటికి వెళ్ళవలసి వస్తే కాటన్ దుస్తులు ధరించాలని, అదేవిధంగా గొడుగులు వాడాలని, తలకు టోపీలు ధరించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నల్ల దుస్తులు ధరించరాదని, మంచినీరు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత ఎక్కువగా ప్రతి ఒక్కరు మజ్జిగ, బార్లీ, తాగునీరు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ తగిలినట్టు సూచనలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశంలో సేద తీరాలని, ఆలస్యం చేయకుండా మెరుగైన వైద్యం కోసం దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సంప్రదించాలని చెప్పారు. ఉపాధి కూలీలకు తాగునీటి సౌకర్యం, నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో లభించే ఓఆర్ఎస్ పాకెట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగరత్న, ఎంఎల్ హెచ్ పవన్ కళ్యాణ్, ఏఎన్ఎం చంద్రకళ, ఆరోగ్య సహాయకులు ఎం. నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు వస్తేనే ఉపాధి లభిస్తుంది



## ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు

శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండల పరిధిలోని లింగదీర్లపల్లి గ్రామంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, సోదరుడు ఎర్రిస్వామి, సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పరిశ్రములు వస్తాయని, పరిశ్రమలు వస్తే మన ప్రాంతంలోని ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఎంతో మందికి ఉపాధి కూడా లభిస్తాయని, అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెదేపా కండువా కప్పుకున్న శాలివాహనులు



## వైకాపా నుంచి తెదేపాలోకి చేరిక

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణముతో పాటు వెలిగొండ గ్రామానికి చెందిన పలువురు శాలివాహనులు ( కుమ్మర ) వైకాపాను వీడి తెదేపాలో చేరారు. బుధవారం వారిని పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా నిలిచి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసా కల్పించారు. వైకాపా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెదేపా లోకి చేరినట్లు శాలివాహన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ గ్రామానికి చెందిన రవి, యుగంధర్, రాజశేఖర్, రామాంజనేయులు, ఉరవకొండ పట్టణానికి చెందిన రామాంజనేయులు, చంద్ర, హనుమంతు, లోకేష్, రామకృష్ణ, రామాంజనేయులు, నంద, మహేంద్ర, పెద్ద ఓబులేసు, నవీన్, రామాంజి, గాది లింగ, వీరేష్, మాల్యం నాగరాజు, సురేంద్ర, తిప్పయ్య, రంగస్వామి, శ్రీకాంత్, రఘు, ధనలక్ష్మి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు, ఎడ్యుకేషన్ సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు పింఛన్లు పంపిణీ పై ఎంపీడీవో సుబ్బరాజు, ఈవోఆర్డి మాధవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షన్లు ఎంసిసి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ లోబడి ఏ విధంగా పంపిణీ చేపట్టాలని వచ్చిన పెన్షన్ లబ్ధిదారులకు నీటి సౌకర్యం, కూర్చోవడానికి వీలుగా చెర్స్ సమకూర్చాలని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆర్డిటి సేవలు సమర్థవంతంగా కొనసాగాలి

## మాంఛోఫెర్రర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో నిరుపేద, బడుగు బలహీన వర్గాల వారికి ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందించే సేవలను సమర్థవంతంగా నిరంతరం కొనసాగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, స్వచ్ఛంద సంస్థ అందించే సేవలకు ఎలాంటి అడ్డంకులు సృష్టించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు అనుమతులను పునరుద్ధరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనుగ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి డిమాండ్ చేశారు. అనంతపురంలోని ఆర్డిటి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ సహ చైర్మన్ మాంచూ ఫెర్రర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనుగ రాజు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కాలంగా ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ అనంత జిల్లాతో పాటు కర్నూలు, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో నిరుపేదలకు సేవ కార్యక్రమాలు అందించినట్లు గుర్తు చేశారు. వెనుకబడిన బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రాంతాలను గుర్తించి అక్కడ వారికి విద్య, వైద్యం, ఉపాధి, గృహ సౌకర్యాలను అందించడంలో ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశంలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించి ముందు వరుసలో ఉన్న స్వచ్ఛంద సంస్థ సేవలను ముందుకు సాగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇరుకున పెట్టాలనుకోవడం దురదృష్టకరమన్నారు. అలాంటి చర్యలను వెంటనే విరమించుకోవాలని, సంస్థ కు అండగా నిలిచి తమ నుంచి అనుమతులు పునరుద్ధరించాలని కోరుతున్నట్లు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. లేదంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చేవరకు ఎమ్మార్పీఎస్ సంస్థ ఆర్డిటి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాయం పల్లి వెంకటేష్, తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో అప్పుడే ప్రలోభాలకు తెరలేపారు

మొదటి పేజీ తరువాయి

ఆమె అనంతపురం రూరల్ మండల పరిధిలో మూడవ రోజు కూడా విస్తృతంగా పర్యటించారు. కొడిమి, ప్రజాచైతన్య కాలనీ, జ్యోతిబసు కాలనీ, ఆటో నగర్, దర్గా కొట్టాలు, తాటిచెర్ల, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత మీరు నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. మరోవైపు 2014 నుంచి 2019 వరకు తాను మీ గ్రామాలకు కాలనీలకు ఎంత అభివృద్ధి, సంక్షేమం చేశానన్నది మీకే తెలుసన్నారు. కానీ ఓటు మాత్రం గత ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డికి వేశారన్నారు. దాని వలన మీకు ఏం ప్రయోజనం జరిగిందో కూడా మీకు అర్థమవుతోందన్నారు. ఏ రోజు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కేవలం ఎమ్మెల్యే సోదరులు వారి తండ్రి వ్యాపారాలు సెటిల్మెంట్లలో మునిగిపోయారన్నారు. ఎవరి వ్యాపారం వారిదేనని.. ప్రజల సమస్యలు మాత్రం గాలికి వదిలేశారన్నారు. భూదంధాలు, ఇసుక, ఎర్రమట్టి మాఫియాతో చెలరేగిపోయారన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో ఓటమి తప్పదన్న ఉద్దేశంతో అప్పుడే ప్రలోభాలకు తెరలేపారన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన చీరలు కొనుగోలు చేశారని.. వాటిని మీ ఇళ్ల వద్దకు తీసుకొస్తారని అన్నారు. ఎవరైనా చీరలు ఇచ్చేందుకు మీ ఇంటి వద్దకు వస్తే వాటిని తీసుకొని ఓటు మాత్రం సైకిల్ గుర్తుకే వేయాలని ఆమె సూచించారు. ఇప్పటివరకు సంపాదించిన అక్రమ సంపాదనలో మీకు ఇస్తున్నది చాలా చిన్నపాటిదని అన్నారు. ఏదో వంద రూపాయల చీర ఇవ్వడం కాదని 5 వేల రూపాయలు మీకు ఇచ్చినా.. వారు చేసిన అక్రమ సంపాదనలో చాలా చిన్నదన్నారు. మరోవైపు వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చంద్రబాబు ఆపేశారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్లు ఆపే మనస్తత్వం ఏ రోజు చంద్రబాబుకు లేదన్నారు. వాలంటీర్ల ద్వారా పింఛన్ల తో పాటు డబ్బు కూడా పంపిణీ చేసే అవకాశం ఉందన్న ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అధికారులు వృద్ధులు వికలాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పెన్షన్ దారులపై మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈరోజు డబ్బుల విడుదల విషయంపై ఎందుకింత జాప్యం జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు అన్ని గమనించి మీ భవిష్యత్తు కోసం అలాగే రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

రామగిరి, కనగానపల్లి, అనంతపురం రూరల్ మండలాల పరిధిలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఆ పార్టీ నుంచి నాయకులు తెలుగుదేశం పార్టీలో వచ్చి చేరుతున్నారు. తాజాగా రామగిరి పంచాయతీ, కనగానపల్లి మండలం, కొండపల్లి మరియు అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ బసవతారకం నగర్ కు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తన క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల సిద్దార్థ వేరు వేరుగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి నుంచి వచ్చామన్న అభిప్రాయంతో ఉండవద్దని.. మీరంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా మేము భావిస్తున్నట్లు సునీత వారితో తెలియజేశారు. మీకు ఈ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. మీ గ్రామాలు, కాలనీల పరిధిలో తెలుగుదేశం పార్టీకి ఈసారి భారీ మెజార్టీ వచ్చే దిశగా పని చేయాలని ఆమె సూచించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు తీరుతోనే తాము పార్టీ మారినట్లు వారు చెప్పారు. కచ్చితంగా టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం రూరల్ మండలం, పాపంపేట పంచాయతీ, బసవతారకం నగర్ కు చెందిన వైకాపా నాయకులైన, యల్లనూరు రవీంద్రనాథ్, మంగలి తిమ్మప్ప, ఎం.అనంతయ్య, ఎం.బాలశివ, ఎం.మునీంద్ర, రాఘవ, ఎం.మారుతీ, జాఫర్ బాషా, జాఫర్ మున్నా, రాజు, గురుప్రసాద్, హరీష్, ఎం.వరలక్ష్మి, జి.లక్ష్మీదేవి, కాంతమ్మ, బి.సునీత, వై.రాధ, వై.చిన్న పెద్దక్క మరియు కనగానపల్లి మండలం, కొండపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులైన, కురుబ రమేష్, కురుబ రవి, రామగిరి మండల కేంద్రానికి చెందిన కోనంకి ముత్యాలప్ప, హరిజన ముత్యాలప్ప, బోయ శ్రీనివాసులు, బోయ ముత్యాలప్ప, కానగలకుంట గ్రామానికి చెందిన మాధవ రెడ్డి, కే.ఆంజనేయులు, వార్డు మెంబర్ హరిజన ఆదినారాయణ తదితరులు.

# రాష్ట్ర పరిరక్షణ కోసమే పార్టీలతో కూటమి

## ఎన్డీఏ ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి



మడకశిర మేజర్ న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల తో పాటు దళితులకు అగ్రవర్ణాలకు పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని మడకశిర తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మడకశిర పట్టణంలో టిడిపి కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలకడం కోసం రాష్ట్ర పరిరక్షణ కోసం అన్ని పార్టీలతో కూటమిగా ఏర్పాట్లు చేసి ఎన్నికల బరిలో నిలిచామని ఆయన పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం ద్వారానే సంపద సృష్టించి రాష్ట్రాన్ని ముందుకు నడిపించగలమని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలు సమానంగా అందాలంటే అది ఒక్క ఎన్డీఏ కూటమితోనే సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగాయని 188 మంది ప్రాణాలు కోల్పోయారని వేలాది మందిపై కేసులో నమోదు చేశారని ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం కోసం ప్రజల ముందుకు రావాలని తెలుగుదేశం కూటమికి ఓటు వేసి గెలిపించాలని కూడా ఆయన కోరారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడం కానీ, నిరుద్యోగ భృతి అందజేయడం కానీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో సాగునీటి పథకాలకు నిధులు వెచ్చించలేదని గత తెలుగుదేశం ప్రభుత్వంలో 68 వేల కోట్ల రూపాయలు వెచ్చించి పట్టిసీమ ద్వారా కృష్ణ జిల్లాకు నీళ్లు తెచ్చి కృష్ణ నీటిని రాయలసీమకు అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమిలో ఏర్పడిన ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోదని కూడా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆదినారాయణ, రామాంజనేయులు హనుమంతే గౌడు, జనసేన శివాజీ , ఈశ్వర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో
# యువత కీలకపాత్ర వహించాలి..

**అవగాహన సదస్సులో అర్బన్ తహసిల్దార్ శివరాంరెడ్డి**



మాట్లాడుతున్న అర్బన్ తహసిల్దార్ శివరాం రెడ్డి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** బాధ్యతా యుతమైన ప్రభుత్వాన్ని ఎంచుకోవడంలో యువత కీలకమైన పాత్ర పోషించాలని అనంతపురం అర్బన్ తహసిల్దార్ శివ రాం రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఓటర్ అవగాహనపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో యువత కీలకమైన పాత్ర పోషించాలంటే ముందుగా ఓటర్ గా నమోదు చేసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మీ ఓటు వేయడంతో పాటు, ప్రతి విద్యార్థి కనీసం పదిమందికి ఓటు యొక్క గొప్పతనం గురించి తెలియజేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా ఓటు కోసం ప్రలోభం చేస్తున్నట్లయితే వారి వివరాలతో పాటు ఫోటోలను కూడా ఎన్నికల యాప్ లో నమోదు చేయడం ద్వారా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా చూడాలని యువతను కోరారు. ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటు అనే ఆయుధం ద్వారా సమర్థవంతమైన నాయకుడిని ఎంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, మీరంతా ప్రజాస్వామ్య మనుగడకు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పద్మావతి, జ్యోతి, జి ఎల్ ఎన్ ప్రసాద్, అచ్యుతానంద, ఎన్ఎస్ఎస్ అధికారులు విష్ణు ప్రియ, సుధాకర్, సోమశేఖర్ రామకృష్ణ, శ్రీనివాసులు బాలాజీ నాయక్, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# ద్విచక్ర వాహనం చోరీ

**రోజుకి ఒకటైన వాహనం చోరీ కానిదే రోజు గడవదు**

**పట్టించుకోని అధికారులు**

**నిర్లక్ష్య సమాధానంతో ఆవేదన చెందుతున్న వాహనదారులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ద్విచక్ర వాహనాల చోరీ రోజువారి తంతుగా మారింది. రోజుకొక ద్విచక్ర వాహనం, పూటకొక సెల్ ఫోన్ చోరీకి గురి కావడం అక్కడ ఆనవాయితీగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో దొంగతనాలు చేసే వారికి అది ఒక అడ్డాగా మారింది. రోజుకు కనీసం ఒక ద్విచక్ర వాహనం, పూటకొక సెల్ఫోన్ అక్కడ దొంగలించబడడం రోజువారి తంతు అయిపోయింది. బాధితులు ఆవేదనతో అధికారుల దృష్టికి తీసుకువెళ్తే వారు నిర్లక్ష్య సమాధానంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమ విలువైన వస్తువులు పోతే అక్కడి అధికారులు ఇస్తున్న సమాధానంతో తీవ్ర నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఆసుపత్రి పరిధిలో రోజువారి తంతు కొనసాగుతున్న కనీసం ఎలాంటి చర్యలు కూడా తీసుకోకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పేరుకే పెద్ద ఆసుపత్రి కానీ ఇక్కడ ఇక్కడ నిత్యం దొంగతనాలకు నిలయంగా మారింది. జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని మదిగుబ్బ గ్రామానికి చెందిన



అశోక్ అనే యువకుడు తన తల్లిని ద్విచక్ర వాహనంలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొచ్చా డు. చికిత్స చేయించిన అనంతరం ద్విచక్ర వాహనం కోసం వెతికితే అది కనిపించకుండా పోయింది. దీంతో అతను తీవ్ర ఆవేదనతో ఆసుపత్రి ఉన్నతాధికారులను సమస్యను వివరించగా ఇది సర్వసాధారణమైన అని వారు సమాధానం చెప్పారు. ఎవరో ఒకరు వేసుకుపోయి ఉంటారు తర్వాత వస్తుంది లే అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.

### దిష్టిబొమ్మల సిసి కెమెరాలు

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వేలకు వేలు ధారబోసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అవి కేవలం దిష్టిబొమ్మలాగే మారాయి. వాటికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు కానీ ఎలాంటి డిస్ప్లే కానీ జరగదు. కేవలం అవి నామమాత్రం గాని వాటిని ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. నిత్యం పర్యవేక్షించే ఇతర సిబ్బంది వాటిని పట్టించుకోకపోవడంతో ఇక్కడ పరిస్థితి రోజురోజుకు చేయి దాటిపోతుంది. కేవలం తమ విలువైన వస్తువులను కోల్పోయిన బాధితులు ఆయా ప్రాంతాలకు వెళ్లి తమ బాధను వెళ్ళగట్టుకున్న వినే నాథుడే కరువయ్యారు. ఇదే తంతు కొనసాగితే ఆసుపత్రికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### 7 నెలల క్రితం మాయమైన బండి ఇప్పటికి దక్కలేదు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్థోవిభాగంలో విధులు నిర్వహించే స్టాఫ్ నర్స్ కుసుమకుమారి కు చెందిన ద్విచక్ర వాహనం ఏడు నెలల క్రితం మాయమైంది. దాని ఆచూకీ ఇప్పటికీ కనుగొనక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ 39 జి యు 2013 నంబర్ కలిగిన హెూండా యాక్టివా (6 జీ) ద్విచక్ర వాహనం ఆర్థోవిభాగానికి ఎదురుగా పార్క్ చేసి ఉండగా గుర్తు



తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. దాని ఆచూకీ నేటికీ కనుగొనలేకపోయారు. దీని మధ్య ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. దీనికి సంబంధించి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఇప్పటికీ కూడా ఆ వాహనం దక్కలేదు. ఆ వాహనం ఆచూకీ దొరుకుతుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# పింఛన్ కోసం టెన్షన్ టెన్షన్!

**మొదటి పేజీ తరువాయి**

వారి ఎదురుచూపులు ఎదురుచూపుగానే మిగిలిపోయింది. 11 తర్వాత కార్యాలయానికి చేరుకొని సాయంత్రం ఐదు గంటలకు ఇస్తామని వారిని కసురుకుంటూ చెప్పి అక్కడి నుంచి పంపించేశారు. దీంతో కన్నీటి పర్యంతమయ్యారు.

### అధికారుల నిర్లక్ష్యం సిబ్బంది అలసత్వం

పాలక ప్రభుత్వం బుధవారం ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ను పంపిణీ చేస్తామని పెద్ద ఎత్తున డబ్బా కొట్టారు. దీంతో పదుల సంఖ్యలో సచివాలయ కేంద్రానికి చేరుకున్న వృద్ధులు 9 దాటిన కార్యాలయానికి ఎవరు రాకపోవడంతో చేసేది లేక అక్కడే కూర్చుండి పోయారు. అధికార యంత్రాంగం సచివాలయ సిబ్బందికి ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో సచివాలయ సిబ్బంది ఆడింది ఆట పాడింది పాటగా మారిపోయింది. అలసత్వం వహిస్తున్నారు అన్న ఆరోపణలు వచ్చినా ఏమి చేయలేక వారిని అలా వదిలేస్తున్నారు.

### తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్నాను



ఉదయం ఏడు గంటల నుంచి సచివాలయం దగ్గర కాపు కాసాను. 11 గంటలైనా ఎవరూ రాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఇక్కడే ఉండి పోవాల్సి వచ్చింది. తొందరగా పెన్షన్ ఇస్తే ఇతర పనులకు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. గంటల తరబడి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తమ బాధ ఎవరికి చెప్పుకోను.

**సయ్యద్ బాషా, సాయి నగర్ మొదటి క్రాస్, అనంతపురం**



## కూటమి అభ్యర్థులను
# గెలిపించుకుందాం...

**ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుతోనే రాష్ట్ర అభివృద్ధి....**

**జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :**

జనసేన,టీడీపీ,బీజేపీ పార్టీల అంతిమ లక్ష్యం ఒక్కటే ఈ అవినీతి ప్రభుత్వన్ని గద్దెదించాలి.. రాష్ట్ర ప్రజలకు సుపరి పాలన అందించాలన్న లక్ష్యంతోనే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేఖ ఓటుని చీలనివ్వను అని చెప్పి అటువైపుగా అడుగులు వేసి ఈరోజు కూటమి ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అన్నారు. బుధవారం అనంతపురం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి పార్టీల మీడియా సమావేశంలో పాల్గొన్న శ్రీలత మాట్లాడారు. ఈరోజు అన్ని పార్టీల లక్ష్యం ఒక్కటే అవినీతి పరున్ని,రాక్షసుణ్ణి అంతం చేయాలని సంక్షేమం మాత్రమే అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి తోపుడు బండ్ల వారితో మొదలు పారిశ్రామిక వేత్తల వరకు అందరినీ తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడన్నారు. మన రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి అరాచకపాలనే నడిచింది. ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ఎక్కడా నియోజక వర్గంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, కనుక మనం అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ విషయాలన్నీ గ్రహించి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన టీడీపీ బీజేపీ కూటమి అభ్యర్థులు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మి నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ల గెలుపుకోసం మేము జనసేన పార్టీ తరపున కృషి చేస్తామని పెండ్యాల శ్రీలత తెలియజేసారు.



## వైయస్సార్సీపి ఖాళీ
# అవుతోంది

**మాజీ మంత్రి పరిటాల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజ కవర్గం, అనంతపురం రూరల్ మండలం, తాటిచెర్ల గ్రామా నికి చెందిన వైకాపా నాయకులైన, వెంకట్రామిరెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రకాష్ రెడ్డి, చిగిచెర్ల నరసింహులు, గోవర్ధన్ రెడ్డి, హరిజన నాగరాజు, పి.నరసింహులు, బాల శివారెడ్డి, సంబశివయ్య తదితర 15కుటుంబాలవారు, స్థానిక పంచాయతీ, మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల సునీతమ్మ గారి సమక్షంలో, ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తాటిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపిలో చేరడం జరిగింది.

## పలువురు తేదేపా నాయకులను కలిసి మద్దతు కోరిన గుమ్మనూరు సోదరులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం కసాపురం రోడ్డు సత్యనారాయణ పేటలోని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్ ను పరిచయ కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి కలిసి మద్ధతు కోరడం జరిగింది. పాత గుంతకల్లులోని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్ను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి కలిసి మద్ధతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నీటి కుంటలో పడి చిన్నారి మృతి



**పెద్దవడుగూరు (మేజర్ న్యూస్):** అప్పటి వరకూ ఎంతో ఆనందంతో కేరింతలు కొట్టిన ఏడాదిన్నర చిన్నారి నీటి టబ్బులో పడి మృతి చెందిన బుధవారం పెద్దవడుగూరు మండలం చింతలచెరువు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు... శివ, లక్ష్మి దంపతులకు కుమార్తె కావ్య, కుమారుడు అఖిల్ సంతానం. సాయంత్రం ఇం టి వద్ద ఆడుకుంటూ ఉన్నఫలంగా నీటి టబ్బులో పడి అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. కళ్ల ఎదుటే ఒక్కగానొక్క కొడుకు విఘతజీ వుడై పడి ఉండడంతో కన్నీరు మున్నీరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు రోధించిన తీరు చూపరులను కంటతడి పెట్టించేసింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పరిటాల సునీతమ్మ సమక్షంలో రామగిరి వైకాపా నుంచి

# పలువురు టిడిపిలోకి చేరిక...



.రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల కేంద్రానికి చెందిన వైకాపా నాయకులైన, కోనంకి ముత్యాలప్ప, హరిజన ముత్యాలప్ప, బోయ శ్రీనివాసులు, బోయ ముత్యాలప్ప, కానగలకుంట గ్రామానికి చెందిన మాధవ రెడ్డి, కే.ఆంజనేయులు, వార్డు మెంబర్ హరిజన ఆదినారాయణ తదితర 10కుటుంబాలవారు, స్థానిక పంచాయతీ, మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, పరిటాల సునీతమ్మ సమక్షంలో బుధవారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో టిడిపిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత వారికి పార్టీ కండువాలను కప్పిలోకి సాధారణంగా ఆహ్వానించారు. టిడిపి ప్రభుత్వ విజయానికి కృషి చేయాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుబ్బరాయుడు కోనంకి వారధి పాల్గొన్నారు.

## వైసీపీనుండి తెలుగుదేశంలోకి 13 కుటుంబాలు చేరిక

శింగనమల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాయనవారి పల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిషత్ గ్యారెంటీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సింగనమల నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నాయనవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి చెందిన ప్రతాప్ యాదవ్, గురువర్ధన్ యాదవ్, నాగేంద్ర ,బోయ నరేంద్ర, బోయ రమణ, బోయ పుల్లయ్య బోయ మాజీ యానిమేటర్ జయరాం గాజుల రమేష్ బలిజ రాంబాబు యాదవ్ రాజేష్ యాదవ్ నరసింహుడు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, లాయర్ ఈశ్వర్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి గోరంట్ల మారుతి నాయుడు గుర్రం లక్ష్మీనారాయణ నాగేంద్రప్రసాద్ బాయినేని ప్రసాద్ గుత్తా విక్రమ్ నాయుడు నరసింహులు రామంజి గోపాల్, రామానాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూర్య వార్తకు స్పందన..

### తీరిన తాగునీటి సమస్య..



నల్లమాడ, మేజర్ న్యూస్ : మేజర్ పంచాయతీ నల్లమాడలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఏరియా, న్యూ బాలాజీ స్కూల్ ప్రాంతాలలో తాగునీటి ఎద్దటి నెలకొనడంతో ఆ ప్రాంత వాసులు పడుతున్న ఇబ్బందు లను ఇటీవల సూర్య దినపత్రికలు ప్రచు రించడం జరిగింది. స్పందించిన పంచాయతీ అధికారులు, సర్పంచ్ మోటారుకు మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. బోరు బావిలో నీరు ఇంకిపోవ డంతో ఆ ప్రాంత ప్రజలు, మహిళలు రోడ్డుకు అడ్డంగా ఖాళీ బిందెలు రాళ్లు అడ్డంపెట్టి నిర సన కార్యక్రమం నిర్వ హించారు. వెంటనే అధికారుల మరో బోరు బావి నుంచి పైప్ లైన్ ఏర్పాటు చేసి తాగు నీటి ఎద్దడి సమస్య పరిష్కరించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు సర్పంచ్, పంచాయతీ అధికా రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పింఛన్ల పంపిణి సజావుగా చేపట్టాలి : ఎంపీడీవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అనంతపురము రూరల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లోనూ ఈనెల 4,5,6 తేదీలల్లో పింఛన్‌దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫింఛన్ సొమ్మును సజావుగా పంపిణి చేయాలని ఎంపీడీవో పుల్లయ్య పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో పింఛన్ల పంపిణిపై సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పింఛన్ల పంపిణికి వాలెంటీర్లను దూరంగా పెట్టాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈనెల నుంచి సచివాలయ సిబ్బంది ద్వారానే వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నడవలేని స్థితిలో ఉన్న వృద్దులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి సచివాలయ సిబ్బందే పింఛన్లు అందచేయాలన్నారు. సచివాలయానికి వచ్చే ఫించన్‌దారులకు అక్కడే సిబ్బంది పంపిణి చేస్తారన్నారు. పింఛన్‌దారులు పింఛన్ కోసం వచ్చేటప్పుడు ఏద్కైనా గుర్తింపుకార్డు తీసుకురావాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా సచివాలయాల వద్ద కచ్చితంగా నీడ ఉండేలా షామీయానాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణికి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానించవద్దని, పాల్గొనకుండా చూడాలని ఎంపీడీవో తెలిపారు.

# టిడిపి అధికారంలోకి వస్తే పింఛన్ 4వేలు.. ఇంటికి వెళ్లి అందిస్తాం

- సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుంబానికి లబ్ధి
- ప్రచారంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్ :** టిడిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారు లందరికీ పింఛన్ రూ. 4వేలు ఇస్తామని పింఛన్ దారులతో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మ డి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దన్నవారిపల్లి పంచా యతీ పూలమాండ్లపల్లి, వేమల గొంది, కొట్టాల, మైరాడ, ఎం. వడ్డిపల్లి, పెద్దన్న వారిపల్లిలలో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రచారం చేపట్టారు. గ్రామాల్లోకి ప్రచారాన్ని కొనసాగించడానికి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ వస్తున్నారన్న సమాచారంతో గ్రామాల మహిళలు హారతుల తో ఘన స్వాగతం పలికారు. టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పూలమాలలు వేస్తూ స్వాగతాలతో ఆహ్వానించారు. ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే పార్టీ కందికుంట ప్రతి ఒక్కరిని ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తూ.. వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ ప్రచార కార్యక్రమాన్ని కొనసా గించారు. వచ్చే ఎన్నికలో కదిరి ఎమ్మెల్యేగా తాను పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిం చాలని ఓటర్లను కందికుంట వెంకట ప్రసాద్ కోరారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి.. ప్రజల భవిష్యత్తుకి ఎంతో కీలకమని అందుకోసమే తెలుగు దేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలన ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాగేసు కుంటున్నారని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సంపద సృష్టికర్త అని ఆయన తోనే మళ్లీ ఆంధ్రప్రదేశ్ పురోభిద్ది సాధ్యమని అందుకో సమే టిడిపిని గెలిపిం చాలని కోరారు. ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మరింత దూకుడుగా తన ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, మేడా శంకర్, తలుపుల మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతిద్దాం..

- జగనన్న సీఎంగా ఉంటేనే సక్రమంగా పథకాలు
- "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మళ్ళీ గెలిపిద్దాం
- పొత్తులు పెట్టుకున్న పార్టీలను నమ్మొద్దు
- శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసిన వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని వీరాంజనేయులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పుట్లూరు మండలం కందిగోపుల, చింతకుంట, చాలవేముల, రంగరాజుకుంట, కుమ్మనమల, తురకవానిపల్లి, కొండగారికుంట, రంగినేపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలసి వీరాంజనేయులు నిర్వహించారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే సంక్షేమ పథకాలు ఇలానే సక్రమంగా అందుతాయని రానున్న ఎన్నికలలో మీ అందరి ఓటు "ఫ్యాన్" గుర్తుపై వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతినెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు వాలంటీర్లు ఇళ్ల వద్దకు వెళ్లి అందించే పింఛన్ల పంపిణీని టిడిపి నేతలు అడ్డుకున్నారన్నారు. పేదల ఉసురు చంద్రబాబునాయుడుకు తగలకుండా మానదన్నారు. ఎన్నికలవేళ ప్రజలను మోసం చేయడానికి టిడిపి నేతలు ఇంటి దగ్గరికి వస్తున్నారని వారిని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మంచి చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను మెజార్టీతో గెలిపించాలని కోరారు. తమ ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటున్న వృద్ధులు తెల్లవారుజామున నిద్రలేవక మునుపే ఇంటి దగ్గరే కుటుంబ పింఛన్ అందిస్తూ వృద్ధులు, వితంతువులు, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన తమ మనవడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే ఓటు వేసి గెలిపిస్తామంటున్నారు. చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు చేసినా గెలవలేరన్నారు. నడవలేని పరిస్థితుల్లో ఉన్న తమలాంటి వృద్ధుల కడుపు కొట్టిన చంద్రబాబుకు మా ఉసురు తప్పకుండా తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అక్రమ మద్యంపై జిల్లాలో ఉక్కుపాదం

- అనంతపురం జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సారథ్యంలో మార్చి నెలలో జరిగిన దాడులు, తదితర వివరాలు
- సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ
- 26,029 టెట్రా పాకెట్లు, 13,360 బెల్లం ఊట ధ్వంసం.. 470.5 లీటర్ల నాటు సారా, 3402 మద్యం సీసాలు స్వాధీనం
- 581 కేసులు నమోదు... 849 మంది అరెస్టు... 138 వాహనాలు సీజ్
- ఇసుక అక్రమ రవాణాపై 64 కేసుల నమోదు, 70 మంది అరెస్టు... 70 వాహనాలు సీజ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సారథ్యంలో ఇతర రాష్ట్రాల మద్యం, ఇసుక అక్రమ రవాణాలపై మార్చి నెలలో దాడులు కొనసాగాయి. ఇతర రాష్ట్రాల నుండీ జిల్లాలోకి అక్రమంగా మద్యం తరలించకుండా పటిష్ట చర్యలు తీసుకు న్నారు. అంతేకాకుండా... జిల్లాలో నాటు సారా తయారీ, నిల్వ, అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా ఉంచారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో సెబ్ , పోలీసు బృందాలు గత నెలలో జిల్లాలోకి అక్రమంగా ఇతర రాష్ట్రాల మద్యం రవాణా చేస్తుండటంపై దాడులు నిర్వహించి 26,029 టెట్రా పాకెట్లు, నాటు సారా తయారీకి ఉపయోగించే 13,360 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 470.5 లీటర్ల నాటు సారా, 3,402 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. కర్నాటక నుండీ జిల్లాలోకి అక్రమంగా మద్యం రవాణా , నాటు సారా తయారీ, అక్రమ రవాణా, విక్రయాలు, పేకాట, తదితర జూదాలపై దాడులు నిర్వహించి మొత్తం 581 కేసులు నమోదు చేసి 849 మంది నిందితులను అరెస్టు చేశారు.

138 వాహనాలు సీజ్ చేశారు. పేకాట కేంద్రా లపై దాడులు నిర్వహించి 20,34,160/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 64 కేసులు నమోదు చేసి 70 మందిని అరెస్టు చేశారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న 70 వాహనాలు సీజ్ చేశారు. జరిమానా సుమారు రూ 8.38 లక్షలు విధించారు.

# నేడు ఎన్‌డిఏ అభ్యర్థి సత్యకుమార్ రాక

**-భారీగా స్వాగత ఏర్పాట్లు**
**-ఎన్టీఆర్ సర్కిల్లో భారీ బహిరంగ సభ**
**-సత్య కుమార్ గెలుపు కోసం పరిటాల శ్రీరామ్ పోరాటం**



**ధర్మవరం మేజర్ న్యూస్**. ఎన్ డి ఏ (టిడిపి బిజెపి జనసేన) కూటమి అభ్యర్థిగా వై సత్యకుమార్ యాదవ్ గురువారం ధర్మవరం విచ్చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి శాసనసభ అభ్యర్థిగా ఎంపికైన తర్వాత మొదటిసారిగా సత్య కుమార్ ధర్మవరం వస్తుండడంతో భారీ ఎత్తున స్వాగత ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 9 గంటలకు బత్తలపల్లి మండలం ఎర్రాయి పల్లికి చేరుకుంటారు. అక్కడి నుంచి వేలాదిమంది అనుచరులు వందలాదిమంది వాహనాలతో ర్యాలీగా ధర్మవరం చేరుకోనున్నారు. ఈ ర్యాలీ కార్యక్రమం పూర్తిగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. దాదాపు 1000 వాహనాలతో ర్యాలీ కొనసాగుతుందని టిడిపి వర్గాలు పేర్కొన్నాయి. ఈ ర్యాలీ బత్తలపల్లికి చేరుకున్న తర్వాత అక్కడ భారీగా తరలివచ్చిన అభిమానులతో మమేకమై అభివాద కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అక్కడ నుంచి పోట్ల మర్రి, వేల్పుమడుగు, నాగలూరు, గోట్లూరు మీదుగా ధర్మారం పట్టణంలోని కదిరి గేటు వద్దకు చేరుకుంటారు. అక్కడ చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి ర్యాలీగా రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం వరకు చేరుకుంటారు. అక్కడ నుంచి వేలాది మందితో పాదయాత్రగా ఎన్టీఆర్ సర్కిల్ కి చేరుకుంటారు. ఎన్టీఆర్ విగ్రహానికి పరిటాల శ్రీరామ్ తో కలసి పూల మాలలు వేసి నివాళులర్పిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ర్యాలీ స్వాగత ఏర్పాట్ల కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్నికె ,ఎన్టీఆర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రానున్నారు.

**సత్య కుమార్ ను కలిసిన ధర్మవరం టిడిపి నేతలు..**

ధర్మవరం టిడిపి కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ బుధవారం హైదరాబాదు నుంచి అనంతపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా సత్య కుమార్ పరిటాల శ్రీరామ్ ఇంటికి వెళ్లి తనకోసం కృషి చేస్తున్న ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున అనంతపురం చేరుకొని సత్య కుమార్ కు అభినందనలు తెలిపారు. 18వ టిడిపి ఇన్చార్జ్ కత్తుల బాబ్జి పుష్పగుచ్ఛంతోపాటు శాలువా కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ జెడటిసి మేకల రామాంజనేయులు మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం

**- సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు క్లస్టర్ ఇంచార్జి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించలేదని విమర్శించారు. బీసీలు బలహీనులు కాదని, వచ్చే ఎన్నికల్లో తమసత్తా చూపిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని, పెన్షన్‌ను నెలకు రూ.4వేలకు పెంచుతామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించి, 16,800 పదవులు దూరం చేశారని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామన్నారు. పెళ్లి కానుకలు రూ.లక్షకు పెంపు, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు అమలు చేస్తారని తెలియజేశారు.

## ప్రజల ఆలోచనా విధానాల్లో మార్పు రావాలి

**-సామాజిక ఉద్యమ నేత ఎస్ఆర్ ఆంజనేయులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం భారతదేశంలో రాజకీయం అంటే అర్థం మారిపోయింది. నాడు రాజకీయాలంటే ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా, సామాజిక శ్రేయస్సే ధ్యేయంగా రాజకీయాల్లోకి చేరి పని చేసేవారని సామాజిక ఉద్యమ నేత ఎస్ఆర్ ఆంజనేయులు తెలియజేశారు. రాను రాను రాజకీయాలంటే మారిన అర్థంతో యువతకు రాజకీయాలపై ఆసక్తి సన్నగిల్లింది. కారణం రాజకీయాలు అడ్డదారులు తొక్కడమేనాని ఆయన అన్నారు. రాజకీయ వ్యవస్థలో మార్పు తెచ్చే సత్తా ఒక్క ఓటరుకు మాత్రమే ఉంది ఎస్ ఆర్ ఆంజనేయులు అన్నారు. ఓటు వేసే ముందు మనం ఎన్నుకునే నాయకుడు నిజంగా ఆ పదవికి అర్హుడు అవుతాడా, ప్రజా సమస్యలపై స్పందించే గుణం అతనికి ఉందా లేదా, సామాజిక సమస్యలపై అతనికి ఉన్న అవగాహన ఉందా లేదా, ఇలాంటి ప్రశ్నలను ఒక్కసారి బేరీజు వేసుకోవాలని ఎస్ ఆర్ ఆంజనేయులు అన్నారు. ముఖ్యంగా యువకులు రాజకీయాల్లోకి ప్రవేశిస్తే ప్రజలు వారి ఆలోచనా విధానం సరైన రీతిలో ఉంటే వారికే పదవులను కట్టబెడితే, కొంత స్వార్థ పర రాజకీయాల నుండి ప్రజలను దూరం చేసిన వారవుతాం రాజకీయ పార్టీలు సైతం యువకుల రంగ ప్రవేశానికి అమిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

# పెన్షన్ల పంపిణీ జాప్యానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

**-వాలంటీర్లను బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్న వైసిపి నాయకులు**
**-సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు ప్రభుత్వంపై మండిపాటు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణమునందు బుధవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి, శ్రీరాములు పాత్రికేయులతో మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ జాప్యానికి ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మండల వ్యాప్తంగా 7346 మంది లబ్ధిదారులు ఉండగా 1వ తారీఖున ఇవ్వాల్సిన పెన్షన్లు 3వ తారీకు కూడా రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వలేకపోతున్నది వాలంటీర్ల మీద సాకులు చెప్పడం ప్రతిపక్షాలపై బురద జల్లడం అధికార పార్టీకి అలవాటయింది. 3వ తారీకు అయిన రాష్ట్ర ప్రభుత్వము అవ్వ తాతలకు ఇవ్వాల్సిన పెన్షన్ల మొత్తాలను మండలాలు వారిగా మొత్తము జమ కాలేక పంచాయతీ కార్యదర్శులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వము అనుసరిస్తున్న వైఖరికి వారి యొక్క అలసత్వం కారణంగా పెన్షన్ల పంపిణీకి ఆలస్యమైనందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడకుండా ఇతరుల మీద నెపం నెట్టడం మంచిది కాదని ఇంతవరకు నగదు జమ కాక పంచాయతీ కార్యదర్శి తలలు పట్టుకొని చింతిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వమేమో 3వ తారీఖున ఇస్తామని సచివాలయం దగ్గర ఇస్తామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారే తప్ప నిధులు జమ చేయడం లేదని, ఈ యొక్క తప్పును రాష్ట్ర ప్రభుత్వము సరిచేసుకోకుండా ఇతరులను మీద నెట్టడం అవ్వ తాతలను, వికలాంగులను, వృద్ధులను ఏడిపించడం మంచిది కాదని వారి యొక్క ఓటు బ్యాంకును మలుచుకోవడానికి వారిలో ప్రతిపక్షాల మీద ద్వేషం పుట్టడానికి కావాలనే ఆలస్యం చేస్తున్నదని ప్రజలందరూ గమనిస్తున్నారని, పెన్షన్ల మీద విపరీతమైన దృశ్రప్రచారం చేయకుండా ఇవ్వాల్సిన పెన్షన్లను త్వరగా నిధులు జమ చేసి పంపిణీ చేస్తే సమస్య ఉండదని ఆయన తెలిపారు. రాజకీయాల కోసం చేతగాని వారిని వికలాంగులను వాడుకోవడం మంచి పద్ధతి కాదని వాలంటీర్ల చేత బలవంతంగా వైసిపి నాయకులు రాజీనామాలు చేయిస్తున్నారని వాలంటీర్లు విధులకు దూరంగా ఉన్నారు కదా ఎందుకు రాజీనామాలు చేయించాలి వారి యొక్క డ్రామాలు వాలంటీర్లు గమనించాలని వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఇది ప్రధానంగా ఉపయోగించుకోవడానికి వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎవరు ఎన్నికలలో బాగా కష్టపడి పని చేస్తే వారికి మరల వాలంటీర్ ఉద్యోగం ఇస్తామని నమ్మబలికి వారిని బలి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## తెలుగుదేశం నుంచి వైఎస్ఆర్సిపిలో చేరిక



**పరిగి, మేజర్ న్యూస్ :** మండలంలోని కోడిగెన హల్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 20 టిడిపి కుటుంబాలు పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో తీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని భావించి వైసిపి పార్టీలోకి చేరిన టిడిపి పార్టీ నాయకులు బడుగు బలహీన వర్గాలకు అందరికీ న్యాయం జరిగేది. ఒక వైసిపి పార్టీలోనేనని భావించి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపి చేరారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ నరసింహమూర్తి, పార్లమెంట్ చేనేత కార్యదర్శి బి ఆర్ నారాయణ, నాయకులు సింగారెడ్డి, నరసింహారెడ్డి, శివరాం రెడ్డి, రాజేష్, నాగమణి, అరుణ్ భాష, నాగభూషణ, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌ని కలిసిన గోనుగుంట్ల భూషణ్



**తాడిమర్రి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థి సత్య కుమార్ ని అనంతపురంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ . ఆయనకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మవరంలో ఎన్నికలలో అనుసరించవలసిన వ్యూహంపై ఎలా ముందుకు వెళ్లాలి అని చర్చించడమైనది. లినేడు బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామం నుండి సత్య కుమార్ కు ఆహ్వానం పలకడానికి భారీ ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలకాలని గోనుగుంట్ల భూషణ్ పేర్కొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



**పరిగి, మేజర్ న్యూస్ :** టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను ఎంపీ అభ్యర్థి బికె పార్థసారథినీ సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ మండల నాయకులు కోరారు. పరిగి మండల నాయకులు మోద గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి బాబు షిరిడి భవిష్యత్ గ్యారెంటీ మరియు సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయండి

**- గ్రామస్తులు**



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో హిందూపురం పోవు రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అధిక లోడు వలన మంగళవారం రాత్రి కాలిపోయింది. రెండు రోజులు కరెంటు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ఎండాకాలం కావడంతో రాత్రి పగలు కరెంటు లేక సంబంధిత అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ అధిక లోడుతో తరచూ కాలిపోయి సమస్యలు వస్తుంటే స్పందించే వారే లేరని స్థానికులు వాపోతున్నారు. పై అధికారులు స్పందించి రొద్దం మండల కేంద్రంలో మరొకటి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేటి నుంచి సవితమ్మ ఎన్నికల ప్రచారం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి సవితమ్మ నేటి నుంచి మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు మండల కన్వీనర్ సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గోపిదేవరపల్లి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని, అలాగే దిగువగంగంపల్లి, దాసిరెడ్డిపల్లి, దాసిరెడ్డిపల్లి తాండా, ఎగువ గంగంపల్లి, కొండిరెడ్డిపల్లి, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపడుతారని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవశ్యకత ఉందని దానిలో భాగంగానే ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను, ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథిలను భారీ మేజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## సత్యకుమార్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనండి



ఓబుల దేవర చెరువు: మేజర్ న్యూస్: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల లో భాగంగా కూటమి తరపున ధర్మవరం నియోజకవర్గ నుండి, కూటమి, అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం మండలంలోని బిజెపి నాయకులు నేటి నుండి ధర్మవరానికి తరలిరావాలని బిజెపి మండల, అధ్యక్షుడు చౌడేపల్లి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆంజనేయ స్వామి గుడి ఆవరణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ధర్మవరానికి తరలివచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం లో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, మేకల వెంకటరమణ, అస్వర్తప్ప, కిష్టప్ప, నాగప్ప, ఆటో అ సి త్ అనసూయమ్మ, పాల్గొన్నారు.

## పింఛన్‌కోసం కిలో మీటర్లు రావాల్సిందే!

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పింఛన్ కావాలంటే 25 కిలోమీటర్లు రావా ల్సిందే అన్నట్లు ఉంది. పి .కొత్తపల్లి గ్రామం లోని అలుగుంటి వారి పల్లి లబ్ధిదారుల పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే అలుగుంటి వారి పల్లి కొత్తపల్లి పంచా యతీలో ఒక గ్రామం ఆ ఊరుకి వెళ్లాలంటే అన్నమయ్య జిల్లా గాలివీడు మీదుగా వెళ్లాలి. అక్కడి నుంచి 7 కిలోమీటర్ల దూరం లో అలుగుంటి వారి పల్లి ఉంది. కొత్తపల్లి నుంచి సుమారు 25 కిలోమీటర్లు ఉంటుం ది. ఆ గ్రామంలో సుమారు 70 గృహాలు 200 మంది జనాభా 150 మంది ఓటర్లు, అందులో 21 మంది పింఛన్దారులు ఉన్నా రు. వీరు ఇప్పటి పరిస్థి తి దృష్ట్యా పింఛన్ తీసుకోవాలంటే 25 కిలోమీటర్లు ఏదోలా వచ్చి పెన్షన్ తీసుకొని 25 కిలోమీటర్లు పోవా ల్సిన పరిస్థితి ఏర్ప డిందని పింఛన్దారులు గగ్గోలు పెడుతున్నారు. అధికారులు స్పందించి గ్రామంలోని పింఛన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## టిడిపిలోకి కొనసాగుతున్న వలసల పర్వం

**– ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో చేరికలు**



తనకల్లు, మేజర్ న్యూస్ :తనకల్లు మండలం నుండి వైఎస్ఆర్సిపి పార్టీని కార్యకర్తలు, నాయకులు పార్టీని వేడి తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్ర సాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. నియోజక వర్గం లోని ఆరు మండ లాల నుండి ప్రతిరోజు కందికుంట సమక్షంలో పార్టీలోకి వలసలు పరంపర కొనసాగు తున్నాయి. బుధవారం తనకల్లు మండలం లోని ఎంపీ తండా, దేవలం తండా, భీమ్లా నాయక్ తండా, బాబే నాయక్ తండా, ఏనుగు గుం డు తండా, నడిమి తండా, గుట్టమీద తండా, రామప్పకుంట తండాల నుండి 100 కుటుం బాలు వైఎస్ఆర్సిపి ని వీడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలోని కార్యకర్తలం తా తండాల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వస్తే అమలు చేయబోయే హామీలు ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యకర్త లంతా ఈ ఎన్నికల ముగిసేంత వరకు పార్టీ గెలుపు కాయి కృషి చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, ఆనంద్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వలసలను ఆపి.. ఉపాధి పనులు కల్పించాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంత జిల్లాలో దళిత వాడ లలు, గిరిజన తండా లలో ప్రజలకుజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కల్పించి వలసలు నివారిం చాలని కదిరి డివిజన్ ఎస్సీ,ఎస్టీ,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి. రాంప్ర సాద్ నాయక్ పేర్కొ న్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు లేక వలసలు వెళుతున్నారని, వారికి వెంటనే పనులు కల్పిం చి వలసలు నివారిం చాలని కోరారు. అంతే కాకుండా ఉపాధి పను లు జరిగే ప్రాంతంలో ఎండ తీవ్రంగా ఉండ డం చేత పనులు జరిగే చోట నీడ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే ఉన్నతాధికా రులు స్పందించి పను లు లేని ప్రాంతాలలో పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ఆర్టీసీ బస్టాండు, హాస్పిటల్, వసతి గృహాలు పాఠశాలల వద్ద చలివేం ద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఆయా గ్రామా లలో పనులు లేని గ్రామా లను గుర్తించి వారికి పనులు కల్పించాలని కోరారు.



# హిందూపురం ప్రజలు నన్ను గెలిపిస్తే అధునాతన ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా

**– జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పరిపూర్ణానంద స్వామి**



**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన శ్రీ పీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద ప్రస్తుతం ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై రోగులతో వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సిటీ స్కాన్ పనిచేయకపోవడం ఎమ్మారై స్కానింగ్ లేకపోవడం ఎక్స్రే ఈసీజీ డిపార్ట్మెంట్లో సిబ్బంది కొరత ఉండడం దాదాపు రోజుకు 800 నుంచి 1000 మంది అవుట్ పేషెంట్స్ ఆసపత్రికి వస్తూ ఉండటం తో వైద్య సిబ్బంది కొరత వల్ల సామాన్య ప్రజలకు సౌకర్యవంతమైన వైద్యం అందడం లేదని అన్నారు జనరల్ వార్డులను డయాలసిస్ సెంటర్ ను ఎక్సరే సెంటర్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడు తూ తనను హిందూపురం ప్రజలు గెలిపిస్తే అధునాతన ఆసుపత్రిగా మారుస్తానని 500 తీసుకోవడం కంటే ఐదు సంవత్సరాల అభివృద్ధి చేయడం ముఖ్యమని ప్రజలు గమనించి నన్ను గెలిపిస్తే నిస్వార్థంగా హిందూపురం ఆసుపత్రి అభివృద్ధి చేయగలనన్న నమ్మకం తనకుందన్నారు. హిందూపురం అభివృద్ధి కొరకు సప్తపది అనే నినాదంతో ముందుకు పోతున్న స్వామీజీ మొదటి పాదంగా గణేష్ సరోవరం రెండవ పాదంగా ఆసుపత్రి అభివృద్ధి పై తన మేనిఫెస్టో ఉంటుందన్నారు. తాను కచ్చితంగా హిందూపురం నుంచి పోటీలో ఉంటానని తాను కావాలనుకుంటే బిజెపి తనకు టికెట్ కేటాయిస్తుందని లేనిపక్షంలో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండబోతున్నానని తెలియజేశారు. నిస్వార్థంగా ఈ ప్రాంతానికి సేవ చేయడానికి వచ్చానని ఐదు సంవత్సరాలు ఈ ప్రాంతంలో అభివృద్ధి చేసి ఇంకో ప్రాంతానికి వెళ్లేవాడినని శాశ్వతంగా ఇక్కడే ఉండి ప్రజాధనాన్ని దోచుకోవాలన్న తాపత్రయం లేదన్నారు. దేశంలో హిందూపురాన్ని రోల్ మోడల్ గా చేయాలన్నదే తన సంకల్పం అన్నారు. తాను ఏదైనా సంకల్పిస్తే దానిని నెరవేర్చే దాకా తన సంకల్పాన్ని మళ్లించనన్నారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ భక్తులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హిందూపురం అభివృధి జగనన్నతోనే సాధ్యం..

**– భార్య తరపున ప్రచారంలో దూసుకుపోతున్న వేణు రెడ్డి**

**– పార్లమెంట్ అభ్యర్థి జె. శాంతమ్మకు అపూర్వ ఆదరణ**



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గఅభ్యర్థి దీపిక భర్త వేణు రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతూ సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో ఆమెకు అపూర్వ ఆదరణ లభిస్తోంది. బుధవారం చిలమత్తూరు మండలం పరిధిలోని సంజీవ రాయుని పల్లి, పాత చామల పల్లి, అదేప్పల్లి తాండ, అదేపల్లి , గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక భర్త వేణు రెడ్డికి, పార్లమెంట్ అభ్యర్థి జె. శాంతమ్మ కు గ్రామ గ్రామంలోనూ అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి గడపకు వెళ్లి వారి క్షేమ సమాచారాలు అడిగి, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకొని, తిరిగి హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, పార్లమెంట్ అభ్యర్థి జె. శాంతమ్మలకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరుచూ, ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమం గడప దాటకుండా, ప్రజల ఇంటి తలుపు తట్టి అవసరమైన పథకాలను అడిగి చేరవేస్తున్న ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని, ప్రజలను అభ్యర్థిస్తున్నారు. మీ బిడ్డ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిన తీరును వివరిస్తూ, జాతీయ రహదారులతో నగరాన్ని తలపిస్తున్న తీరును ప్రజలు గమనించాలన్నారు.దేవుడు దయవలన, మీ ఆశీర్వాదంతో వైఎస్ఆర్ ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి వస్తే హిందూపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను గమనించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వం మాదిరి ప్రభుత్వ పనుల ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన అవసరమైన పనుల కోసం నాయకుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వాలంటీర్లు ఇంటి వద్ద అడిగి మరీ చేస్తున్న ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలని ప్రజలకు సూచించారు. వాలంటీర్ల సేవలను చూసి ఓర్వలేని తెలుగుదేశం నాయకులు, తెల్లవారుజామున నిద్ర లేపి అందజేస్తున్న పండుటాకుల పించన్ లను అందకుండా చేసి, నడవలేని వృద్ధులు, వికలాంగులను కార్యాలయాలకు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి తీసుకువచ్చిందని, తెలుగుదేశం అధికారంలోకి రాకనే తన బుద్ధి చూపిస్తుందని, వీటన్నింటినీ ప్రజలకు గమనిస్తున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరొక్కసారి ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం, హిందూపురం నియోజకవర్గం లోఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, పార్లమెంట్ అభ్యర్థి జె. శాంతమ్మ విజయం ఎవరూ ఆపడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అలుపెరగకుండా ప్రచారంలో దీపిక భర్త వేణు రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి జె. శాంతమ్మ దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు. కార్యకర్తలు ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

## బాబు సూపర్ సిక్స్ కరపత్రాల పంపిణీ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొడికొండ పంచాయతీలో కొడికొండ గ్రామంలో బాబు సూపర్ సిక్స్ కరపత్రాలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు అందులో ఉన్నటు వంటి ఆరు పథకాలను గురించి వివరించి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణకు, పార్లమెంట్ అభ్యర్థి బికె పార్థసాధికి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపిం చాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొడికొండ టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.



## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన బిఎస్ఎఫ్ ఐజి



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శిల్ప కళల నిధి శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆల యాన్ని బుధవారం నాడు బిఎస్ఎఫ్ ఐజి కైలాస్ చంద్ర జాట్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ దేవాలయ అతిథి మర్యా దలతో ఆహ్వానించారు. అనంతరం శ్రీ దుర్గా వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయంలోని శిల్పకళాలను, వేలాడే స్తంభాన్ని, తైలవర్ణ చిత్రాలను, ఏడు శిరస్సుల నాగేంద్రడిని , అర్ధాంతరంగా నిలిచిపోయిన కళ్యాణ మండపాన్ని, ఏకశిలా నంది తదితర ఆలయ చరిత్రను ఆయనకు వివరించారు. అనంతరం ఆలయం మర్యాదలకు శాలువాలు కప్పి, మాలలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపు రం రూరల్ సీఐ ఈరన్న లేపాక్షి ఎస్సై గోపి పాల్గొన్నారు.

# పుంగనూరు పెత్తనాన్ని కదిరి ప్రజలు సహించరు

- అప్పులపాలైన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూటమిపై ఉంది
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత కూటమిదే..
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్




**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గంలో పుంగనూరు పెత్తనాన్ని చెలాయించాలని చూస్తున్నారని, వారి పెత్తనాన్ని కదిరి ప్రజలు సహించరని తెదేపా, జనసేన, బీజేపీకూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు తీసుకురావడం కోసం మూడు పార్టీల కలయిక ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే కూటమిదే అని, ప్రజల జీవనాడి పోలవరంను గత టిడిపి ప్రభుత్వ హయాంలో 70శాతం పూర్తి చేశామని, ఎన్డీయే కూటమి అధికారం చేపట్టిన తర్వాత మిగిలిన పనులను పూర్తి చేస్తామన్నారు. గత సార్వత్రిక ఎకన్నికల సమయంలో గంపెడు హామీలిచ్చిన అధికారంలోకి వచ్చిన వైకాపా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశార న్నారు. ప్రజా పాలన అందిస్తామన్న జగన్మోహన్‌రెడ్డి అధికారం వచ్చాక ప్రజా ఖండక పాలన కొనసాగిస్తు న్నారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చడంతోనే ముఖ్యమంత్రి రివర్స్ పాలన ప్రారంభించారని, ఈ అరాచక పాలనను అంతమోదించడానికి కూటమి ఏర్పడినట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజల అభివృద్ధిని విస్మరించారన్నారు. కూటమి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అమలుపరుస్తామన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెదేపా, బీజేపీ, జనసేన కూటమిపై ఉందన్నారు. గత తెదేపా హయాంలో కదిరి నియోజకవర్గంలో హంద్రీనీవా ద్వారా చెరువులకు నీరు అందించామని, మిగిలిపోయిన చెరువులకు సైతం నీరు అందిస్తామని తెలిపారు. బీసీలను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని, అధికారం చేపట్టిన తర్వాత బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికన జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు మోసం చేశారని విమర్శించారు. ఎన్డీయే కూటమి అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు నిరుద్యోగ యువకుతకు రూ. 3వేలు నిరుద్యోగ భృతిని అందిస్తామని పేర్కొన్నారు. మహిళా శక్త పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, ఫించన్లను రూ. 4వేలు ఇస్తామని, తల్లికి వందనం పేరుతో ఇంట్లో మంది పిల్లలు చదువుతుంటే ఒక్కొక్కరికి రూ. 15వేలు చొప్పున తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుం దన్నారు. ప్రజలు అత్మగౌరవాన్ని చూస్తారని, వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ముస్లిం మైనార్టీల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా తెదేపా అండగా ఉంటుందని తెలిపారు. ముస్లిం మైనార్టీల సోదరులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో ఎన్డీయే అభ్యర్థుల పోటీలో ఉన్న చోట రాజకీయ లబ్ది కోసం మతం రంగు పులుముతూ రాజకీయాలు చేయడానికి వైసీపీ ప్రాకూలాడుతోందని ఆరోపించారు. ఇలాంటి కార్యక్ర మాలు మానుకోవాలనిహితువు పలికారు. సమావేశం లో టిడిపి నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వేణుగోపాల్‌రెడ్డి, జనసేన నాయకులు లక్ష్మన్న, అశ్వర్థకుమార్, మహేష్ పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116




# రెండో రోజు శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు..

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీ కదిరి లక్ష్మీనర సింహస్వామి బ్రహ్మోత్సవాలలో పక్షంలో రోజులపాటు వైభవంగా సాగాయి. స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళ బుధవారాల్లో ఆలయం ఈవో వెండి దండి శ్రీనివా సరెడ్డి ఆధ్వర్యంలో పర్యవే క్షణ అధికారి రమేష్ బాబు పర్యవేక్షణలో కొనసాగించారు. బుధవారం హుండీ లెక్కింపు లో రూ. 36, 74 ,845 లు, బంగారం 94 గ్రాములు, వెండి 1.700 గ్రాములు ఆదాయంగా వచ్చినట్లు తెలిపారు. దీనితో హుండీ లెక్కింపు పూర్తి కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల వ్యాప్తంగా ఉన్న అనేక మంది వాలంటీర్లు తమ పదవికి స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లా ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలను ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించడం వాలంటీర్ వ్యవస్థ లక్ష్యం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాలంటీర్ వ్యవస్థకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ కారణంగా తెలుగుదేశం పార్టీ అసంతృప్తితో విమర్శిస్తూ వస్తోంది తాజాగా చంద్రబాబు నాయుడు వాలంటీర్ వ్యవస్థపై ఎలక్షన్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయటం వలన తీవ్ర మనస్థాపాలకి గురై స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న తమపై ప్రతిపక్ష పార్టీలు అబాండాలు వేయటం వల్ల తాము తీవ్ర మనస్థాపానికి గురయ్యామని జరగబోవు ఎలక్షన్లలో జగన్మోహన్ రెడ్డి మరోసారి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా శ్రీధర్ రెడ్డి నీ గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు

# ఎన్నికల వేళ సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా పెట్టండి : జిల్లా ఎస్పీ..



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఎన్నికలవేళ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నటువంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి అని , సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న సోషల్ మీడియా సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని ఎస్పీ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా మాధ్యమాలలో పాటించాల్సిన నియమ నిబంధనలను సిబ్బందికి సూచించారు.సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ లలో తప్పుదారి పట్టించే సమాచారాన్ని గాని మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలను ఎవరూ పోస్ట్ చేయడం, ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలిని, ట్రోలింగ్ ఆన్లైన్ వేధింపులు తప్పుడు వార్తలు ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం లేదా రెండు వర్గాల మధ్య విద్వేషాలకు దారి తీసే మరియు విద్వేషాలు సృష్టించే సమాచారాన్ని వెంటనే తెలుసుకునే విధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ లో నమోదవుతున్న ఫిర్యాదులు, తదితర విషయాలను ఎస్పీకి సిఐ హేమంత్ కుమార్ వివరించారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ ఎన్ విష్ణు , సైబర్ క్రైమ్ సిఐ హేమంత్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

# పెన్షన్ల పంపిణీపై రాజకీయ దురుద్దేశానికి పాల్పడుతున్న తెలుగుదేశం

- వృద్ధులను ఇబ్బందులకు గురి చేస్తున్న టిడిపి
- ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, ఈర లక్కప్ప

**మడకశిర మేజర్ న్యూస్ :** ఇంటి వద్దకే పెన్షన్లను అందిస్తున్న వాలంటీర్లను రాజకీయ దురుద్దేశంతో చంద్రబాబు ఫిర్యాదు చేసి అడ్డుకోవడం వల్లనే వృద్ధులు, వికలాంగులు నేడు ఇబ్బందులకు గురికాల్సిన పరిస్థితి ఏర్పడిందని హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, మడకశిర అభ్యర్థి ఈరలక్కప్పలు మండిపడ్డారు. బుధవారం మడకశిర పట్టణంలోని రవిశేఖర్ రెడ్డి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమి కమిటీలతో పార్టీ నేతలకు పెన్షన్లు అందించిన ఘనత చంద్రబాబుది అయితే, గడపగడపకు వెళ్లి పార్టీల రహితంగా వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని పేర్కొన్నారు. నేడు వాలంటీర్ల వల్ల ఏమో జరిగిపోతుంది అని భయాందోళనలతో వారిపై ఫిర్యాదు చేసి ఒకటవ తేదీన పెన్షన్ రాకుండా అడ్డుకోవడం టిడిపి వారి 'దుర్మార్గమైన చర్యకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. జగనన్న బస్సు యాత్రకు ఎంతోమంది చేతకాక పోయిన వృద్ధులు వికలాంగులు తరలివచ్చి పెన్షన్‌లపై ఫిర్యాదు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇంతటి రాజకీయ దుశ్చర్యకు పాల్పడిన చరిత్ర చంద్రబాబుకే దక్కుతుందని ఆమె ఆరోపించారు. రాజకీయానికి సయ్యనాలే తప్ప వృద్ధుల విషయంలో జనం విషయంలో మనం ప్రజల తరఫున రాజకీయం చేయాలే తప్ప నీచమైన రాజకీయాన్ని చంద్రబాబు చేయడాన్ని ప్రజలందరూ గ్రహిస్తున్నారు మీకు బుద్ధి చెప్పే రోజు అతి దగ్గరలో ఉందని వారు పేర్కొన్నారు. టిడిపి అంటేనే కుట్ర రాజకీయాలకు ప్రసిద్ధి చెందిందన్నారు. బలహీన వర్గాలకు అండగా ఉండే ఏకైక నాయకుడు మా నాయకుడు అన్నారు. పెన్షన్లను పంపిణీలో వాలంటీర్ల ద్వారా అడ్డుకోవడమే కాకుండా వృద్ధుల ఆగ్రహానికి గురై నేడు మండల కేంద్రాల్లో కార్యాలయాల వద్దకు వెళ్లి టిడిపి వారు ఇళ్లవద్దే పంపిణీ చేయండి అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని వారుఎద్దేవా చేశారు. మీ నీచమైన రాజకీయ చరిత్రను ప్రజలు గ్రహిస్తున్నారు, త్వరలోనే మీకు బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివకుమార్,సర్పంచ్ వాగేష్, హల్కూరు కాంతరాజు ,నిర్మలరవి శేఖర్ రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ల పంపిణీని రాజకీయం చేస్తున్న వైసిపి..

## - రెవెన్యూ గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయాలి...

## - జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అవ్వ తాతలు.. దివ్యాంగులు.. ఒంటరి మహిళలు వితంతువులకు అందించే సామాజిక పింఛన్లను సకాలంలో అందించాలని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ డిమాండ్ చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై కక్షపూరితంగా వ్యవహరించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భీమ్లా నాయక్ సినిమా టికెట్లను వీఆర్వోలతో అందించలేదా.. కరోనా సమయంలో రెవెన్యూ సిబ్బందిని మద్యం షాపుల వద్ద డ్యూటీల పేరిట నిలబెట్టలేదా అని ప్రశ్నించారు. మరి ఇప్పుడు ఎందుకు సామాజిక పింఛన్లను రెవెన్యూ సచివాలయ సిబ్బంది ద్వారా అందించలేకపోతున్నారని భవాని రవికుమార్ ప్రశ్నించారు. సామాజిక పింఛన్లపై ఆధారపడిన వారికి సకాలంలో పింఛన్లు ఇవ్వకుండా వైసిపి రాజకీయం చేయాలని చూడడం ఆ పార్టీ వైఖరికి నిదర్శనం అన్నారు. తక్షణమే సామాజిక పింఛన్లను రెవెన్యూ, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఆకట్టుకున్న వార్షిక సాంస్కృతిక కార్యక్రమాలు..







అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను పెంపొందించుకోవడానికి ఆర్ట్స్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం బుధవారం వార్షిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో యువతి యువకులు పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. శాస్త్రీయ, వెస్టర్న్ గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసాతి భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జాతీయ యువజన అవార్డు గ్రహీత, యూత్ ఐకాన్ బిసాతీ భరత్ జన్మదినం పురస్కరించుకొని అనంతపురంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రెడ్ క్రాస్ సొసైటి లో రక్తదాన శిబిరం ను నిర్వహించారు యువత ఎక్కువ మొత్తం లో పాల్గొని రక్త దానం చేశారు. అలాగే ప్రభుత్వ శిశు గృహం లో పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు , పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది. జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్ జన్మదిన సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ వారి స్వగృహం లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజెసి ఆశీర్వదించారు. అలాగే బిసాతి భరత్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి తెలుసుకొని ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాతి జీవన్ కుమార్ కే. జయ మారుతి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, ఎస్ రాజా, కే. మహేంద్ర , గణేష్ నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



# ఏపీజిఎల్ఐ సమస్యలను పరిష్కరించండి : ఎస్‌టియు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా నందు ఉపాధ్యాయుల నెల వారీ ప్రీమియంలు జీతాల నుండి చెల్లిం పులు జరుగుతున్నా చాలా నెలలు జమ కాలేదని, మిస్సింగ్ క్రెడిట్ క్రింద చూపిస్తు న్నాయని, కొత్త బాండ్లు మంజూరు కావడంలే దని వెంటనే మిస్సింగ్ క్రెడిట్స్ జమచేసి కొత్త బాండ్లు మంజూరు చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన ఉపాధ్యా యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ సేవలు ప్రారంభమైన 2013 -14 సంవత్సరం నుం డి నెలవారి ప్రీమియం చెల్లింపులు మాత్రమే ఏపీజీఎల్ఐ సైట్లో అందుబాటులో ఉండడం, అంతకు ముందు సంవత్సరాల నెలవారీ జమ చేసిన ప్రీమియం చెల్లింపులు అందుబాటులో లేక పోవడంతో మిస్సింగ్ క్రెడిట్స్ కోసం కార్యాలయాల చుట్టూ ఉపాధ్యాయులు తిరగాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కో ఉపా ధ్యాయునికి 10 నుండి 20 నెలల ప్రీమియం జమ కాకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నార న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ వారు పాలసీ దారుల ప్రయోజనాల రీత్యా ఏపీజీఎల్ ఐ సేవలను క్రమబద్ధీక రించి, పాలసీ వివరా లు, స్వీకరించిన చందా లు, తీసుకున్న లోన్ వంటి వివరాలు అప్డేట్ చేసామని, ఈ డేటా ధృవీకరణ మరియు నిర్ధారణ కోసం నిధి పోర్టల్ లో ప్రతి ఉద్యోగి లాగిన్లో అందుబాటు లో ఉంచామని ఏవైనా వ్యత్యాసాలు వున్న ట్లయితే, ఈ నెల 30 లోగా ప్రతి ఉద్యోగి ధృవీకరణ చేయాలని ఆ శాఖ వారు నోటీసు ఇవ్వడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. నూతనంగా అప్లై చేసి న బాండ్లు డిడిఓ పరిధిలోని నిధి పోస్టర్ నుండి ఉపాధ్యాయులకు అందుబాటులోకి తెస్తామని చెబుతున్నా అది ఇంతవరకు ఆచర ణలోకి రాలేదని కొత్త బాండ్ల కోసం ఉపాధ్యా యులు సంవత్సరాల తరబడి ఎదురుచూ డాల్సిన పరిస్థితి ఏర్ప డిందని విమర్శించారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల మిస్సింగ్ క్రెడిట్స్ జమచేసి కొత్త బాండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు రామాంజ నేయులు మాట్లాడు తూ భోజన తర సిబ్బందికి జేవిల్ పదో న్నతులు కల్పిస్తుండగా అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్న తులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వెంటనే స్కూల్ అసిస్టెంట్లకు జెవిల్ ప్రమో షన్లు ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు రామాం జులు, జిల్లా కార్యదర్శి రమణ నాయక్, ఉపా ధ్యాయులు మురళి, సందీప్, రిజ్వానుల్లా, ఖాన్ షఫీ, షరీఫ్, సుదర్శన్ గోపాల్ పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రతి పేదవాడి ఆకలి బాధలు తెలుసుకుని, వారికి సహాయం చేయడమే రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశ్యంగా భావించిన ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ గౌరవ సభ్యులు జనాబ్ షేక్ వలి బాషా తండ్రి జనాబ్ షేక్ ఖలీల్ బాషా, ముంతాజ్ పేదవారైన ముస్లింలను గుర్తించి వారు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే పవిత్రమైన ఉద్దేశంతో రంజాన్ తోఫా కిట్లను బుధవారం ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హోమ్ లో పంపిణీ చేశారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమంలో దాత వలి బాషా, సునిర, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తాడిమర్రి లాల్ బాషా, ఉపాధ్యక్షురాలు ముం తాజ్, సెక్రెటరీ ఫక్రుద్దీన్ , ట్రెజరర్ షకీల్ఉద్దీన్, జిలాన్ పాల్గొన్నారు. దాతల కుటుంబ సభ్యుల పట్ల అల్లాహ్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పేదలు ఆశీర్వదించారు.

# ఘనంగా వైకాపా నేత రవిశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు అతని స్వగృహంలో అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మ, మడకశిర శాసనసభ అభ్యర్థి ఈరలకప్ప వైకాపా నేతలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా శాంతమ్మ మాట్లాడుతూ రవి శేఖర్ రెడ్డి అభిమానులందరూ కూడా వైకాపా జెండా మడకశిర లోను హిందూపురం పార్లమెంట్ లోను ఎగర వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అప్పుడే మీరు బర్తడే గిఫ్ట్ గా ఇవ్వగలిగిన వారవుతారు అన్నారు. దేవుడు వారికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కూడా వారు పేర్కొన్నారు. తొలత బాణసంచా పేల్చి అనంతరం కేక్ కట్ చేసి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో.వైకాపా నేతలు మాజీ జెడ్పిటిసి శివకుమార్ , అమరా పురం సర్పంచ్ వాగేష్, రాష్ట్ర వక్కలిగ సాధికార సమితి సభ్యుడు కాంతరాజు, జడ్పిటిసి భూతరాజు మాజీ కన్వీనర్, ఎంపీటీసీ హనుమంతరాయప్ప, న్యాయవాది అశ్వత్ నారాయణ, . ఆగలి మహేంద్ర, జవనడుకు లక్ష్మణ్ యువ నాయకులు ఫణి యాదవ్, జగన్నాథ రెడ్డి, నగేష్, సర్పంచ్ అనిత తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోలేని ప్రభుత్వాన్ని ఓడించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత ఖరీఫ్ లో అనంత జిల్లాలో 31 మండలాలు గాను 28 మండలాలు కరువు ప్రకటించడం జరిగిందని రైతాంగాన్ని ఆదుకోలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పిలుపునిచ్చారు. స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల మరణాలు, వలసలు, ఎండిపోతున్నటి పంటలను చూస్తూ కూడా ఆదుకోలేదన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఉద్యమం చేస్తున్న వారిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. రబీలో 14 మండలాలు కరువుగా ప్రకటించిన జరిగిందన్నారు. నిన్నటి రోజున తాడిపత్రి, పెద్దవడుగూరు, కూడేరు మండలాలకు సంబంధించి చుక్కలూరు, ముచ్చుకోట, కూడేరు మండలాలకు సంబంధించిన రైతులు తమ పొలంలో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి, డాక్టర్ సునీత, వివేకానంద రెడ్డిని హత్య చేసిన అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఏ విధంగా పాల్గొంటారని ప్రశ్నించడం జరిగిందన్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పి ప్రజలను ఓటు అడగాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇసుక, మద్యం, మట్టి , మాఫియా దోచుకుంటూ,ప్రజల పన్నుల తో 10 శాతం అభివృద్ధి చేస్తూ 90 శాతం నిధులను దోపిడీ చేశారన్నారు. తెలుగుదేశం, బిజెపి తో పొత్తు పెట్టుకోవడానికి చూస్తుంటే చంద్రబాబు నాయుడు అవకాశవాది అని పేర్కొన్నారు. 10 అసెంబ్లీ స్థానాలు 6 పార్లమెంట్ స్థానాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవకాశవాదుల పార్టీ అయిన ఎన్ డి ఏ పార్టీలను ఓడించా లన్నారు. దేశంలో ఇండియా కూటమి తరుపున కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ముస్లిం లీగ్ పార్టీలను ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, రాప్తాడు నియోజకవర్గం సభ్యులు పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ కార్యదర్శి సి. జాఫర్

### పోలింగ్ కేంద్రాలలో వికలాంగులకు
# ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి
### - విహెచ్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్, వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలలో వికలాంగులు ఓటు వేయుటకు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక వసతులు సౌకర్యాలు కల్పించి వికలాంగులకు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ ఓటు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల కమిషన్ అధికారులను విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వికలాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని వారిని నేరుగా ఓటు వేసే విధంగ చర్యలు తీసుకోవాలని కోరారు. వికలాగులు వృద్ధుల కొరకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని వికలాంగులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండ చూడాలని స్వేచ్ఛగ వికలాంగులు ఓటు వినియోగించుకునే విధంగ చర్యలు చేపట్టాలని ఎన్నికల కమిషనర్ ను ఆయన కోరారు.

### గుంతకల్ టిడిపి ఎమ్మెల్యే టికెట్
# జితేందర్ గౌడ్‌కే ఇవ్వాలి..
### - ఈడిగ, గౌడ సంఘాల నాయకుల డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గుంతకల్లు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే టికెట్ జితేందర్ గౌడ్ కే ఇవ్వాలని, ఈ విషయంలో టిడిపి అధిష్టానం పునరాలోచించాలని జిల్లా ఈడిగ, గౌడ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ పై టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పునరాలోచించాలని, గౌడ ఈడిగ కులానికి చెందిన జితేంద్ర గౌడ్ కాకుండా వేరే వ్యక్తికి ఇవ్వడం సరైంది కాదన్నారు. జితేంద్ర గౌడ్ కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా తిరిగి ఈడీగ, గౌడ్స్ తో ఒక బహిరంగసభ ఏర్పాటుచేసి టీడీపీ కి వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వెంకటేసు గౌడ్, రేణుక ఎల్లమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ నాయనపల్లి రాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె నాగేశ్వరరావు గౌడ్, రాష్ట్ర నాయకులు జయచంద్ర గౌడ్ , డాక్టర్ శంకర గౌడ్ గౌడ్ సంఘం మాజీ నాయకులు లిటిల్ ఫ్లవర్ ఆంజనేయులు గౌడ్ ,టీచర్ నాగభూషన గౌడ్, టీచర్ నారాయణస్వామి గౌడ్, సూరి బాబు గౌడ్, శివనంద గౌడ, బాబు గౌడ్ఆంజనేయ గౌడ్ రఘునాథ్ గౌడ్ ,రాజేంద్ర గౌడ్ , రామంజి గౌడ్ ,చిన్న రఘు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబోధనల అనువాదకులు అనిల్ కుమార్ మృతి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సత్య సాయి బోధనలను ఉపన్యాసాలను ఆంగ్ల అనువాదకులు ప్రొఫెసర్ అనిల్ కుమార్ (80) మృతి చెందారు. బుధవారం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు. సుదీర్ఘకాలంగా సత్యసాయిబాబా అనువాదకులుగా సేవలు అందించిన ఆయన మృతి పట్ల బాబా భక్తులు దిగ్భ్రాంతి చెందారు. దేశ విదేశాలలో సుపరిత వ్యక్తి అయిన బాబా అనువాదకులు మృతి చెందడం పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## నేత్రదానం..



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తాడపత్రి కి చెందిన చల్ల స్వాతి (32) వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. నగరంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బుధ వారం ఉదయం ఆమె మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేసేం దుకు ముందుకు వచ్చారు. వారి దాతృ త్వాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలతలు ప్రత్యేకంగా కొనియాడారు.

# ఆర్డీటి సంస్థకు విదేశాల నుంచి వచ్చే నిధులను పునరుద్ధరించాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పేదిరిక నిర్మూలనే ధ్యేయంగా 40 ఏళ్లుగా అనంతపురము జిల్లాలో సేవా కార్యక్రమాలు చేపడు తున్న ఆర్డీటి సంస్థకు విదేశాల నుంచి వచ్చే నిధులను రాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులను నిలుపుదల చేయడం దారుణమని, ఆర్డీటి సంస్థకు నిధులు అందేలా ఎఫ్ఆర్‌సీఏ రెన్యువల్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప కోరారు. బుధవారం ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి ఆర్డీటి సంస్థ డైరెక్టర్ మంఛూ ఫెర్రర్‌ను కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అక్కులప్ప మాట్లాడుతూ కరువు, పేదరికంతో అల్లాడుతున్న అనంతపురము జిల్లాలో ఆర్డీటి సంస్థను నెలకొల్పి పేదలకు అండగా నిలిచిన అపద్బాంధువుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అన్నారు. 40 ఏళ్లుగా జిల్లాలో ని గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలను నిర్మించిందన్నారు. పేదరికంతో చదువుకు దూరం కాకూడదని పల్లెల్లో బడులు ఏర్పాటు పేద పిల్లలకు చదువులు చెప్పించిందన్నారు. పేదలకు వైద్యం కోసం ఆస్పత్రులను నిర్మించి ఉచితంగా వైద్య సేవలను అందించిందని కొనియాడారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఆర్డీటి చేయూత నిచ్చిందిందని కొనియాడారు. దీంతో పాటు వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను ఆర్డీటి సంస్థ కల్పించిందని కొనియాడారు. అలాంటి సంస్థకు విదేశీ నిధులను నిలుపుదల చేయడం అన్యాయమని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు ఉషారాణి , ఎంఆర్పిఎస్ రాయలసీమ అధికార ప్రతినిధి అక్కులప్ప, జిల్లాల అధికార ప్రతినిధి సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, పార్లమెంట్ అధ్యక్షులు వెంకటేశులు, అనంతపురం అర్బన్ అధ్యక్షులు నాగరాజు చెన్నప్ప, సురేష్ పాల్గొన్నారు.

### 193 చెరువులకు నీరు ఇస్తానని
# మాట తప్పిన శ్రీధర్ రెడ్డికి ఎందుకు ఓటు వేయాలి

**- పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి**



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి

పుట్టపర్తి మేజర్ న్యూస్: గత ఎన్నికలకు ముందు పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులకు నీరు అందించి తిరిగి ఓటు అడగడానికి వస్తానని చెప్పిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట నిలుపుకోవడంలో విఫలమయ్యారని అలాంటి వ్యక్తికి ఎందుకు ఓటు వేయాలని పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన పుట్టపర్తిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 193 చెరువులకు నీరు నింపిన తర్వాత ఓటు అడగడానికి వస్తానని చెప్పిన ఎమ్మెల్యే, ఎన్నికలకు ముందు పుట్టపర్తి మండలంలోని చెర్లోపల్లి వద్ద కొన్ని పైపులను దింపి హడావుడి చేశారన్నారు. ఇచ్చిన హామీలను మరచిపోయిన శ్రీధర్ రెడ్డికి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. 850 కోట్ల ప్రాజెక్టు మంజూరు అయితే జిల్లాకు సంబంధించిన మంత్రి గానీ లేదా ముఖ్యమంత్రి గాని వచ్చి శంకుస్థాపన చేస్తారని, ప్రజలను మభ్యపెట్టడానికి శ్రీధర్ రెడ్డి హడావుడిగా శిలాఫలకం ఆవిష్కరించారన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రచారం తప్ప చేతలలో చేసింది ఏమీ లేదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన గురు శిష్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి లు జిమ్మిక్కులు చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. మీరు ఇద్దరూ నియోజకవర్గ సమస్యలను పట్టించుకునే పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలలో బతికే ఉందని అయితే పార్టీకి నాయకత్వం లోపం వల్ల కాస్త వెనకబడి ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి అనే పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళకు లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత రైతుల గురించి ఆలోచించిన నాయకుడు కరువయ్యారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ప్రకటించడం జరుగుతుందని, దేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వాలన్నారు. సమావేశంలో మాజీ డిసిసి ప్రెసిడెంట్ కోటా సత్యం తోపాటు పుట్ల గంగాద్రి పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్‌ను కలిసిన రాయల్ మురళి



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ధర్మవరం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ని కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, టిడిపి సీనియర్ నాయకులు రాయల్ మురళి బుధవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాం క్షలు తెలుపుతూ.. ఉమ్మడి అభ్యర్థి విజయానికి టిడిపి తరఫున కృషి చేస్తామని రాయల్ మురళి పేర్కొన్నారు.

## జయహో బిసి సమావేశం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని స్థానిక గీతా మందిరం యందు టీడిపి మండ ల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జయహో బిసి, బూత్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. రాబోవు ఎన్నిక ల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని నాయకులు తో సుదీర్ఘమైన చర్చలు జరిపారు. పలువురు నాయకులు మాట్లా డుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను అంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్ర బాబుతోనే సాధ్యమని, ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను గెలిపించు కోవాల్సిన బాధ్యత అందురి పైన ఉందని తెలిపారు. మాజీ ఎంపీపీ మాబు సాబ్, జిల్లా మైనార్టీ నాయకులు బార్ బషీర్ అహ్మద్, మాజీమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థనా యుడు, ప్రసాద్ నాయుడు, గుత్తా ప్రసాద్, బిసి నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చంద్రబాబు కుతంత్రాలకు
# కాలమే సమాధానం చెబుతుంది
### - జడ్పీటీసీ నీలం భాస్కర్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఆవు చేన్లో మేస్తే దూడ గట్టును మేస్తుందా అన్న చందంగా టిడిపి నాయకుల కుతంత్రా లకు కాలమే సమాధానం చెప్పుతుంది. ప్రజలకు మంచి జరిగితే ఓర్చుకోలేని చంద్ర బాబు ఎప్పటిలాగే తన వక్రబుద్ధిని తన. తన అనుమాయులు ద్వారా ప్రదర్శించారు. ఎప్పటిలాగే ఒకటో తారీకు నే పెన్షన్లు వాలంటీర్ల ద్వారా అందించడం ఓర్చుకోలేని చంద్రబాబు తన కుల నాయకులతో ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేయించి, తద్వారా వారేదో విజయం సాధించిన అనుభూతి పొందుతున్నారు. వారి కుతంత్రాలు ప్రజలకు తెలిసేసరికి ఆ నిందలు జగన్ గారి మీద వేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. సాక్షాత్తు రాజమండ్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి వాసు పబ్లిక్ గా చంద్రబాబుతో కలిసి మేమే ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేసి సకాలంలో పెన్షన్స్ అందకుండా చేయగలిగామని తెలపటం వారి నీచ రాజకీయానికి ఇదొక నిదర్శనం. మీ దుర్మార్గపు ఆలోచనలతో పెన్షన్స్ నుంచి సకాలంలో అందకుండా చేయగలిగేరే తప్ప మంచి చేసిన నాయ కులను ప్రజలు ఎప్పుడూ కూడా మర్చిపోరు. నాయకులు ఎట్టి పరిస్థితులలోనూ ప్రజలు బాగోగు కోరుకునే రకం కాదు. అధికారం కోసం మాత్రమే ఆరాటపడుతున్నారే తప్ప ప్రజల బాగోగులు తెలుగుదేశం నాయకులలో ఏ కోశానా లేదు. మన భవిష్యత్తు బాగుండాలన్న మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న జగనన్నే ం ముఖ్యమంత్రిగా ఉండాల, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలి.

# పింఛన్ల కోసం పడిగాపులు...

## – టిడిపి వల్ల లబ్ధిదారులకు ఇబ్బందులు.. – ఆగ్రహం వ్యక్తం చేసిన వైసిపి నేతలు

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల వ్యాప్తంగా వృద్ధాప్య పింఛన్దారులు ఎర్రటి ఎండలో పింఛన్ కోసం బుధవారం ఆయా గ్రామాల సచివాలయందు పింఛన్దారులు బార్లు తీరారు, ఎండను కూడా లెక్కచేయ కుండా పెన్షన్ కోసం లబ్ధిదారులు ఎగబ డ్డారు, ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గంటల కొద్ది ప్రజలు ఎదురు చూశారు, ఈ సందర్భంగా పింఛన్దారులు మాట్లాడుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉదయమే వాలంటీర్ల ద్వారా మా ఇంటి తలుపులు తట్టి లేపి మరీ పెన్షన్ఇచ్చి పోయే వారిని, ఇదేమి దౌర్భాగ్యం ఎర్రటి ఎండలో పెన్షన్ కోసం కాచుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని పెన్షన్ దారులు వాపోతు న్నారు, సచివాలయం దగ్గర త్రాగడానికి నీరు కూడా అధికారులు ఏర్పాటు చేయలే దని ప్రజల ఆవేదన చెందుతున్నట్టు తెలిసింది,, అలాగే వైయస్సార్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు ఈ సందర్భం గా మాట్లాడుతూ 1వ తేదీ వచ్చిందంటే పింఛన్లు ఇంటివద్దకు వచ్చేవని ఈరోజు చంద్రబాబు బినామి నిమ్మగడ్డ రమేష్చౌదరి ఎన్నికల కమిషన్కు ఇచ్చిన ఫిర్యాదు చూస్తే బాధేస్తోందిని వికలాంగులు, డయాలసిస్ ఉద్యోగులు, వృద్ధులు ఇంటివద్ద కాలుమీద కాలువేసుకుని కూర్చున్నా వారివద్దకు వెల్లి పింఛన్లు ఇచ్చేలా జగనన్న ఐదేళ్ల కిందట శ్రీకారం చుట్టారు నీ అయితే నిమ్మగడ్డర రమేష్చౌదరి ఫిర్యాదుతో వాలంటీర్లు ఇళ్ల వద్దకు వెల్లి పింఛన్లు ఇవ్వకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ కారణంగా పింఛన్ల కోసం మళ్లీ పడిగాపులు కాసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, జె సి ఎస్ మండల కన్వీనర్ జిల్లెపల్లి దేవేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి తోపుదుర్తి రామాంజనేయులు, ఇప్పేరు ఎంపీటీసీ రమేష్ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



కమ్మూరులో పెన్షన్ కోసం పడిగాపులు కాస్తున్న పెన్షన్ దారులు...



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్సిపి మండల నాయకులు